

1875 — 1914

అపరశంకరుడు

శ్రీ బెల్లం కొండ రామరాయ కవీంద్రులు

VEDANTA DHARMA MANJARI. 1901 AD. (KALI BHUSHANAM)

AUTHOR : - BELLAMKONDA RAMA RAYA KAVINDRULU.(1875 – 1914)

ORIGINAL:- SANSKRIT.(SANSKRIT LANGUAGE IN TELUGU LIPI.)

TELUGU :-SRI. DHARMAPURI SESHA GIRI SARMA.(01-03-1956)

FIRST PRINT :- 1956.

COPIES :- 1000.

CONTACT : -

BELLAMKONDA RAMA RAYA KAVINDRULA TRUST.

SRI NILAYAM

D.NO:- 12-8-5/5

PRAKASHA NAGAR

NARASARAO PET -522 601.

GUNTUR DISTRICT

ANDHRAPRADESH.INDIA.

Ph.No's :- (+91) 9700311109 AND (+91) 9866400133.

శ్రీ హయగ్రీవాయనమః

కలి భూషణమ్

1. భువి కృతత్రేతాద్వాపరకలినామకం యుగచతుష్టయమస్తి. తత్రకృతే ధర్మవృషభశ్చతుష్పాత్, త్రేతాయాం త్రిపాత్, ద్వాపరే ద్విపాత్, కలావేకపాత్. త్రేతాయామవశిష్ట ఏకః పాదః, ద్వాపరే పాదద్వయం, కలౌ పాదత్రయం చాధర్మేణ పూర్యతే. స చ కలౌ ధర్మస్యైకః

శ్రీ హయగ్రీవాయనమః

కలి భూషణము

1. భూలోకమున కృతయుగము త్రేతా యుగము ద్వాపరయుగము కలియుగము అని నాలుగు యుగములున్నవి. ధర్మమనెడి వృషభము కృతయుగమున నాల్గుపాదములుగలిగి యుండును. త్రేతాయుగమున మూడుపాదములతోనుండును. ద్వాపరమున రెండుపాదములు, కలియుగమున నొక్కపాదము మాత్రమే యుండును. త్రేతాయుగమున మిగిలిన యొక

పాదో భవిష్యత్కాలే నజ్క్ష్యతి. అధర్మశ్చ చతుష్పాత్పుష్టో భవిష్యతి. అతఏవాధర్మమయః కలిః. కలే రధర్మమయత్వఞ్చ ప్రకృతజనగతాధర్మైరవగమ్యతే. తే చాధర్మాః సఙ్గ్రహేణ కథ్యన్తే. విస్తరేణ దుర్వచత్వాత్తేషామ్.

2. తథాహి—ద్విజా యుక్తకాలే జాతకర్మాదిసంస్కారశూన్యాః అయుక్తకాలే కృతోపనయనా అపి సంధ్యావందనవివర్జితాః వేదాధ్యయనరహితాః కథఞ్చిదధీతవేదా అపి తదర్థావబోధవిధురాః వేదవిక్రయిణః స్వదారపరిత్యాగినః

పాదము ద్వాపరమున రెండుపాదములు, కలియందు మూడు పాదములును అధర్మముచే పూరింపబడును. కలియందు ధర్మమునకున్న ఒక్కపాదముకూడ కొంతకాలమునకు నశింపనున్నది. అప్పు డధర్మము నాల్గుపాదములతో దృఢముగా నిలచును. కావున కలికాల మధర్మమయమై యున్నది. ఆ యధర్మము ప్రకృతకాలమున ప్రజలొనర్చు నధర్మములను బట్టి తెలియదగియున్నది. ఆ యధర్మములను విపులముగ జెప్పుట యసాధ్యముగాన సంగ్రహముగా దెల్పుచున్నాను.

2. అవి యెవ్వియన—వినుడు: ద్విజులు యుక్తవయసున జాతకర్మాది సంస్కారముల జేయరు. వయసు మీరిన పిదప ఉపనయనము జేసికొన్నను సంధ్యావందనము జేయరు. వేదాధ్యయన మొనర్పరు. ఒకవేళ నెటులనో వేదాధ్యయనము జేసినను దానియర్థము తెలిసికొనరు. డబ్బు తీసికొని

పరదారరతాః దివాస్వాపా దివామైథునాః కన్యావిక్రయిణః మాతాపిత్రోరపోషకాః పిత్రా విభక్తాః మాతాపితృగురుదేవద్విజదూషణ తత్పరాః అన్నవిక్రయిణః యేన కేనాప్యుపాయేన ధనార్జనతత్పరాః.

౩. వేశ్యాలమ్పటాః అగమ్యాగామినః అభక్ష్యభక్షిణః మద్యపాయినః మదకరవస్తుసేవినః అవిహితనియతకర్మాణః కృషీవలాః వణిజః గోమహిష్యాదివిక్రయిణః శిష్యవిత్తాపహారిణః శూద్రాన్నభోజినః క్రీతాన్నభోజినః సంఘాన్నభోజినః ఊఢవిధవాః రజస్వలావివాహకారిణః సూర్యోదయే సూర్యాస్త

వేదము జెప్పుదురు. తమభార్యలవిడనాడి అన్యకాంతల బ్రేమించుచుందురు. పగటినిద్ర దివాసంభోగము జేయు చుందురు. కన్యలను విక్రయింతురు. తలిదండ్రులను బోషింపరు. తండ్రితో విభాగమొనర్చుకొని యుందురు. తలిదండ్రులను గురువులను దేవతలను బ్రాహ్మణులను దూషించుటయం దాసక్తులై యుందురు. అన్నము విక్రయింతురు. ఏ యుపాయము చేతనైనను ధనార్జనము చేయ సమకట్టుదురు.

౩. వేశ్యాలంపటులు—కూడరాని స్త్రీల గూడువారు తినగూడనివి తినువారు మద్యపానము సేయువారు మత్తుపదార్థముల సేవించువారు శాస్త్రము విధింపని పనులను నియమముగా జేయువారు సేద్యము జేయువారు వ్యాపారము జేయువారు గోవులను గేదెలను గొని యమ్మువారు శిష్యులధ

మయే చ స్వపన్తః లిఙ్గినః చక్రిణః వీతశిఖాః క్రీతయజ్ఞోప వీతధారిణః వృథాకలహకారిణః కవితావిక్రయిణః అవర్ణ్య వర్ణినః శూన్యలలాటాః రజకవస్త్రధారిణః మ్లేచ్ఛహూణ సంసర్గిణః.

4. అకృతశౌచాః ఉష్ణోదకస్నాయినః అహ్ని ద్విర్భో జినః ఏకాదశ్యాం జయన్త్యాశ్చాన్నభోజినః శ్రాద్ధదివసేఽపి

న మపహరించువారు శూద్రుల యన్నము దినువారు విక్ర యాన్నము భుజించువారు సంఘభోజనము జేయువారు వితంతువుల బెండ్లాడువారు కుమార్తెలు రజస్వలలైనపిదపవివా హము జేయువారు సూర్యోదయకాలమున సూర్యాస్తమ య కాలమునను నిద్రబోవువారు లింగమును సన్న్యాస చిహ్న ములను ధరించువారు తప్తచక్రాంకితులు జుట్టుముడి లేనివారు అంగడిలో కొనిన జందెము ధరించువారు వ్యర్థముగా గల హించువారు కవిత్వమును విక్రయించువారు వర్ణింపగూడని వి వర్ణించువారు తిలకము ధరింపనివారు చాకలిబట్టలగట్టు కొనువారు మ్లేచ్ఛులతోడను బాశ్చాత్యులతోడను స్నేహ ము జేయువారు.

4. మలమూత్ర విసర్జనాదులు జేసినపుడు సరియగు శౌ చము జేయనివారు ఉష్ణోదకముతో స్నానముజేయనివారు ప గటియందు రెండుమార్లుభుజించువారు ఏకాదశి జయన్తిము న్నగు దినములలో భోజనము సేయువారు శ్రాద్ధముపెట్టినదిన

వేశ్యాసక్తినః ధూమపాయినః అనధీతగీర్వాణభాషాః అధీత
హూణమ్లేచ్ఛాదిభాషాః సముద్రయాయినః దేవబ్రాహ్మణ
గోధనాపహారాః శ్వవృత్త్యుపజీవినః ద్యూతకారిణః మత్స్య
ణాదిప్రాణిహింసాకారిణః గాయకాః నటాః భిషజః శస్త్ర
వృత్త్యుపజీవినః దేవలకాః స్వామిద్రోహిణః ఉద్వాహకల్పిత
కన్యాః అనృతవాదినః.

5. దంభార్థమల్పధనేనాయథావిధికృతయజ్ఞాః యజ్ఞాద్య
ర్థమార్జితేన ధనేన కుటుంబపోషిణః అయోగ్యాదగ్రాహ్యాస్వ

మునగూడ వేశ్యతో గూడువారు పొగ త్రాగువారు సంస్కృ
తము జదువని వారు ఆంగ్లమ్లేచ్ఛ భాషల నభ్యసించువారు
సముద్రముపై బయనముచేయువారు దేవతలయొక్కయు
బ్రాహ్మణులయొక్కయు గోవులయొక్కయు ధనము నపహ
రించువారు సేవకవృత్తితో జీవించువారు జూదమాడువారు
చల్లులు మొదలైన ప్రాణులను జంపువారు గాయకులు నటు
లు వైద్యులు ఆయుధ వృత్తితో జీవించువారు పూజారులు
యజమానిని మోసము జేయువారు ఒకసారి వివాహమైన
కన్యను కొనువారు అనృతము జెప్పువారు .

5. కొద్దిధనముతో నాడంబరమునకై శాస్త్రము
నతప్పి యజ్ఞములాచరించువారు యజ్ఞము పేరుతో ధనమా
ర్జించి కుటుంబపోషణ మొనర్చువారు అయోగ్యుని వద్దనుం
డి స్వీకరింపరానిదిగూడ స్వీకరించువారు శూద్రులు చాకలి

పి గ్రాహిణః శూద్రరజక నాపితాదీనామపి పౌరోహిత్యకారి ణః రథకారాణామపి బ్రహ్మోపదేశకారిణః తీర్థధ్వాజ్జ్యాః దురాచారాశ్చ భవన్తి.

6. స్త్రియస్తు ఉపనిషదధ్యయనకారిణ్యః అశుశ్రూషితపతయః సాలగ్రామార్చనాపరాః వేదవాదిన్యః జారిణ్యః శౌర్యరతాః హింసితగర్భాః స్వసఙ్గతపురుషప్రాణాదిహార ప్రచురరోగాః అతికామాః సన్మార్గగామినమపి యువానం బలాదసన్మార్గే ప్రవేశయన్త్యః పతివ్రతాయా అప్యపవాదం జనయన్త్యః నటవిటగాయకానుయాయిన్యః బాలఘ్న్యః పతి

మంగలి మున్నగు వారికి పౌరోహిత్యముజేయువారు రథకారులకుగూడ బ్రహ్మోపదేశము జేయువారు క్షేత్రములలో నీటికాసులు గొనువారు ఇవ్విధముగ నానావిధములగు దురాచారముల జేయుపురుషులుందురు.

6. ఇక స్త్రీలన్ననో—ఉపనిషత్తుల జదువుట పతిసేవ మానుట సాలగ్రామముల నర్చించుట వేదముపల్కుట వ్యభిచరించుట దొంగిలించుట గర్భస్రావమొనర్చుట తమ్ముజేరినపురుషుల జంపెడి రోగములు గల్గియుండుట మితిమీరి కామించుట సద్వర్తనము గలవానినిగూడ బలవంతముగ దుష్ప్రవర్తన లోనికి దింపుట పతివ్రతలపై నిందలమోపుట నటవిటగాయకులను వెంబడించుట శిశువులజంపుట పతులజంపుట

ఘ్న్యః కన్యాదూషిణ్యః స్వైరిణ్యః నిర్లజ్జాశ్చ భవన్తి.

7. ద్విజేతరాశ్చ అకృతద్విజశుశ్రూషాః శిఖాయజ్ఞోపవీతధారిత్వేన ద్విజవదవభాసమానాః వేదాధ్యయనాదికరాః స్నానసంధ్యాదితత్పరాః కుణ్డలాలఙ్కృతాః బ్రాహ్మణాతిరస్కారిణః శ్రౌతస్మార్తకర్మకారిణః ద్విజాచారాశ్చ భవన్తి.

8. ఏవమధర్మమయత్వాదేవ కలియుగే జనాః ప్రాయేణాల్పాయుషః వ్యాధిగ్రస్తా మన్దబుద్ధయశ్శక్తిహీనా అలసా దరిద్రా బహులదుఃఖా అత్యల్పసుఖా మిత్రాపత్యకలత్రవియు

కన్యలను భ్రష్టురాండ్రజేయుట మున్నగు దుర్గుణములు గల్గి సిగ్గువీడి స్వేచ్ఛగా సంచరించుచుందురు.

7. ఇక ద్విజేతరులు (శూద్రులు) ద్విజశుశ్రూష విరమించి శిఖాయజ్ఞోపవీతముల ధరించి బ్రాహ్మణులవలె గనుపించుచు వేదాధ్యయనముచేయుచు స్నానసంధ్యావందనములందాసక్తులై కుండలములధరించి బ్రాహ్మణుల దెగనాడుచు శ్రౌతస్మార్తకర్మల నాచరించుచు ద్విజాచారముల నవలంబించి యుందురు.

8. ఇటుల కలికాల మధర్మ మయమగుట సామాన్యముగ ప్రజ లల్పాయుష్యముగలవారు రోగపీడితులు మందమతులు శక్తిహీనులు సోమరులు దరిద్రులు బహుదుఃఖమునల్ప సుఖముగలవారు భార్యను సంతానమును మిత్రులను

క్తా అనాథాశ్చభవన్తి.

9. ఏవం పాపీయాంస ఏతే బహీర్వారకైర్యాతనా అనుభూయజాయన్తే మ్రియన్తే చ క్రిమికీటక పశు పక్షితరుల తాదిరూపేణేత్యహో కలిదౌరాత్మ్యమ్!

10. కలినా హి జీవానాం బుద్ధయః కామక్రోధాదిభిఃపరిభావితాః అయం హి కలిః స్త్రీమోద్యూతం పానం హింసాం సువర్ణంచాధి ష్ఠిత్య స్థితస్సన్ ప్రమోదతే. న హి స్త్ర్యాదివశమగతః పురుషధౌరేయః కశ్చిదద్యోపలభ్యతే. అతఏవ 'వేధా ద్వేధా భ్రమం చక్రే కాన్తాసు కనకేషు చ, తాసు తేష్వప్యనాసక్త

కోల్పోయినవారు అనాథులునై యుందురు.

9. ఇటుల పాపవర్తనులైనవీరు నరకమునబడి నానా యాతనలబడి పుట్టుచు జచ్చుచు క్రిమికీట పశుపక్షిరూపము లను తరులతాది రూపములను ధరించు చుందురు. ఆహా! ఏమి యీ కలికాల దుష్టత్వము!

10. కలిపురుషుడు మానవుల బుద్ధులను కామక్రోధా దులకు వశపఱచును. స్త్రీలు జూదము మద్యము మాంసము ధనము ననెడి ఐదుస్థానముల నధిష్ఠించి కలిపురుషుడు సంతసిం చుచుండును. కాంతాది పరవశుడుగాని పురుషపుంగవు డీ కాలముల గానబడడుగదా! కావుననే ఒకమహాకవి యిటుల వ్రాసెను. "కాంతలయందును కనకమునందును చిక్కుకొను లాగు బ్రహ్మదేవుడు రెండువిధములైన మోహముల సృజిం

స్నాతూద్ఛ్గో నరాకృతిరితి' స్మర్యతే.

11. అస్య చ కలేర్నివృత్తిర్బహూశకాలాదనన్తరం భవిష్యతి, తస్మాదస్మాకం కా గతిరితి శోచతః ప్రతీదం కలిభూషణం' మయాలిఖ్యతే.

12. యద్యప్యేవం దుష్టస్తథా ప్యతీవ శిష్ట ఏవాయం కలిః. తథా హి- యుగాన్తరేషు నరమేధః గోమేధః అశ్వమేధః అతిథేరాగమనే గోవిశసనం పశువిశసనం మాంసేన శ్రాద్ధవిధానం జ్యేష్ఠే మృతే సతి తద్భార్యాయాం పుత్రోత్పాదనం విప్రస్య క్షత్రియభార్యాయాం పుత్రోత్పాదనం ద్విజస్య శూద్రకన్యోపయమః.

చెను. ఈ రెంటియందును చిక్కకొనని వాడు మనుష్యరూపముధరించిన యీశ్వరుడే."

11. ఇట్టికలియుగ మెంతయో కాలము గడచినగాని నశింపదు, ఇకమనకు గతియెద్ది? యని దుఃఖించువారిని గూర్చి యీ'కలిభూషణము'ను నేను వ్రాయుచున్నాను

13. పై దెల్పినరీతి కలియుగ మెంతచెడ్డదిగా గన్పించినను మిక్కిలి మంచిదనియే తోచుచున్నది. ఎట్లన

—: పూర్వయుగ ధర్మములు :—

ఇతరయుగములలో (నరమేధము) మనుష్యుని గోవును అశ్వమును హూమమొనర్చు యజ్ఞములు, అతిథి వచ్చిన

13. రజస్వలోపయమః ఊఢాయాః పునరుద్వాహః సముద్రయాతుః స్వీకారః పరార్థం మధుపర్కే పశువిశసనమ్ మద్యపానం దాసగోపాలాద్యన్నభోజనం ద్విజస్య యతేస్స ర్వవర్ణేషు భిక్షాటనం బలాత్కారాదినా దుష్టస్త్రీసఙ్గ్రహః భృగ్వగ్ని పతనైశ్చైవ వృద్ధాది మరణం. చేత్యాదయో ధ ర్మాశ్శస్సన్తి. కలౌ తు నిషిద్ధాస్తే. స్పష్టశ్చాయమర్థో నిర్ణ యసింధౌ.

పుడు గోవును పశువును వధించి గౌరవించుట. మాంసముతో శ్రాద్ధము పెట్టుట. అన్నగారు సంతానహీనుడై చనిపో యినయెడల అతని భార్యయందు పుత్రుని బుట్టించుట బ్రా హ్మణుడు, క్షత్రియ స్త్రీ యందు పుత్రుని కలిగించుట బ్రా హ్మణ క్షత్రియ వైశ్యులు శూద్రకన్యను వివాహమాడుట.

13. రజస్వలావివాహము పెండ్లియైన స్త్రీకి మఱల పెండ్లి సేయుట సముద్రముపై పయనించినవారిని కలుపుకొనుట మధుపర్కమునకై పశువును జంపుట మద్యము ద్రావుట దా సులు గోపాలురు మున్నగు శూద్రుల యన్నము ద్విజులు భుజించుట యతులన్ని జాతులకడ భిక్షగైకొనుట బలాత్కా రాదులచే చెడిపోయిన స్త్రీలను స్వీకరించుట పర్వత శిఖరము నుంచి పడియో అగ్నియందు దుమికియో వృద్ధాదులు మర ణించుట మున్నగునవి ధర్మములై యుండెను. కలియుగమున నివియన్నియు నిషేధింప బడినవి. ఈ విషయము నిర్ణయసిం ధువులో స్ఫుటముగ వ్రాయబడియున్నది.

14. న చ నిషిద్ధమపి విధవోద్వాహాదికం కలావధునా వర్తత ఏవేతి వాచ్యమ్! క్వాచిత్కత్వాత్తస్య శిష్టైరపరిగృహీతత్వాచ్చ. ఏవం గవాశ్వ మనుష్య పశ్వాది ప్రాణిహింసనం మాంసభక్షణం మద్యపానం విధవోద్వహనమగమ్యాగమనం శూద్రస్త్ర్యుద్వహనం శూద్రాన్న భోజనం బలాత్కారమరణమిత్యాద్యధర్మరాహిత్యాచ్ఛిష్ట ఏవాయం కలియుగః.

15 న చ విధవోద్వాహః స్త్రీణాం వేదాధ్యయనం సముద్రయాతుః స్వీకారశ్చేత్యేతత్త్రయం యుగాన్తరీయం

---

14 ప్ర:— విధవావివాహము కలియందు నిషేధింపబడినను చేయుచునే యున్నారుకదా!

ఉ:— ఎచ్చటనో యొకటి జరుగుచున్నది. శిష్టులు దాని నంగీకరించుటయులేదు. మఱియు గోవులు అశ్వములు మనుజులు మేకలు మున్నగు ప్రాణులను హింసించుట మాంసము భక్షించుట మద్యము సేవించుట కూడరాని యువతుల బొందుట శూద్రస్త్రీలను పెండ్లాడుట శూద్రాన్నము భుజించుట బలాత్కారముగ మరణించుట మున్నగు నధర్మములు లేనందున కలియుగము శిష్టాచార సంపన్నమై యున్నది.

15. ప్ర:— విధవావివాహము స్త్రీలు వేదముజదువుట సముద్రయానము జేసినవానిని స్వీకరించుట ఈమూడు విషయ

ధర్మ ఏవేత్యధునాపి కర్తవ్యమేవేతి వాచ్యమ్. యుగాన్తరేషు తస్య ధర్మత్వమస్తు వా మా వా. అధునా తు తదధర్మ ఏవేత్యధ్యవసీయతే. తథా హి— కోఽత్ర విధవాయా దాతా వరాయ? న చ పిత్రైవేతి వాచ్యమ్, తస్య విధవాయాం స్వామిత్వాభావాత్. ప్రథమాయ హి వరాయ పితుస్స్వకన్యానిష్ఠం స్వామిత్వం దత్తం. న హి కస్మైచిత్కేనచిద్దత్తా గౌరన్యస్మై తేనైవ పునర్దాతుం శక్యతే నాపి భర్త్రేతివాచ్యమ్! తస్య మృతత్వాత్. మృతేః ప్రాగేవ భర్త్రా న హి భార్యా కస్మైచిద్దీయతే, దాతుమిష్యతే శక్యతే వా, నాపి స్వయమేవ సా యజ్క్యాత్మన శ్రయేతేతి

ములు ఇతర యుగములలో ధర్మములుగాన నిపుడుగూడ ధర్మములుగా నాచరించిన నేమి?

ఉ:— పూర్వయుగములలో నవి ధర్మమా కాదా యనునది యటుండనిమ్ము. ఇప్పుడు మాత్రమధర్మమే యనుట నిశ్చయము. ఎట్లందురా? విధవా వివాహమునుగూర్చి చర్చింతము. విధవరాలైన స్త్రీని వరునకిచ్చు వారెవరు? తండ్రియే యిచ్చునందుమా అతనికి ఆమెయందు హక్కు లేదు ఏలయన తనకు పుత్రికపైనున్న హక్కును ఆమె మొదటి వివాహమున వరునకిచ్చియుండెను. ఒకడు తనయావు నొకనికి దానముచేసి తిరిగిదానినే మరియొకనికి దానముచేయ వీలుండదుగదా! అటులకాదు భర్తయే మరియొకనికిచ్చునందుమా

వాచ్యమపుత్రాయా స్తస్యా భర్తృ శ్రాద్ధాది పరిత్యాగా యోగాత్. సపుత్రాయాం పుత్రత్యాగాయోగాచ్చ. అక్షత యోన్యా ఏవ విధవాయా ఉద్వాహో యుగాన్తరేపి విహితో న తు క్షతయోన్యా ఇతి సపుత్రాయా విధవాయాః పునరుద్వాహాయోగాచ్చ.

16. న చ భర్తృశ్రాద్ధాదికమపరిత్యజ్యైవ విధవా కశ్చిన శ్రయేతేతి వాచ్యమ్. విధవాయాః కేశబన్ధో భర్తృ బంధాయ జాయత ఇతి కేశబన్ధ విహీనాయా భర్తృశ్రా

అతడు చనిపోయినగదా విధవరాలగుట బ్రతికియుండగా నెవ్వడును తనభార్య నొరులకీయడు, ఈయగోరడు, ఈయజాలడును. పోనిండు ఆమె స్వయముగనే మరియొకపతి నాశ్రయించెనందుమా అదియుక్తము కాదు. ఆమెకు పుత్రులు లేనిచో పతి శ్రాద్ధము తాను పెట్టవలసి యుండును. దానిని విడచుటకు వీలులేదుగదా! పుత్రులుండు రేని వారిని విడచిపోవుటయు యుక్తముకాదు. పూర్వయుగములందైన ను గర్భాధానముకానట్టి వితంతువుల వివాహమంగీకరింప బడినదేకాని గర్భాధానమైన విధవకు పునర్వివాహము లేదు. పుత్రవతియైన విధవ కే పరిస్థితియందును వివాహము చెల్లదు.

16. పతిశ్రాద్ధము విడువకయే మరియొకనిని స్వీకరించునందురేమో. విధవరాలికి కేశఖండనముకూడ విధింపబడి యున్నది. కేశఖండనము గావించుకొని భర్తృశ్రాద్ధము పెట్టుచున్న విధవరాలు సుమంగలి యెట్లగును? పతి శ్రాద్ధము

ద్ధకారిణ్యాశ్చ తస్యాస్సువాసినీత్వాయోగాత్. న చైవం
భర్తృశ్రాద్ధాదికం త్యక్త్వైవాన్యం శ్రయత ఇతి వాచ్యమ్.
భర్తృభార్యే పరస్పరమితి శాస్త్రమతిక్రమ్య శ్రాద్ధ త్యాగి
న్యాస్తస్యాః మృతాహే సమతిక్రాన్తే చణ్డాలః కోటిజన్మసు
ఇతి పతితత్వాపత్తేః.

17. కిఞ్చ ఉదూఢపురుషాన్తరా - మృతభర్తృకా
చేయం నారీ కిం విధవా? ఉత సధవా? నాద్యః పక్షః ధవ
సహితాయా విధవాత్వాయోగాత్. నాన్త్యః, మృతధవా
యా సధవాత్వాయోగాచ్చ, అపి చ సగోత్రకన్యావివాహ
స్తావదయుక్తః. భారద్వాజసగోత్రోద్భవా కౌండిన్యగోత్రో
ద్భవేనాదావూఢా చేయం విధవా కిం భారద్వాజసగోత్రో

విడిచియే మరొకనిని చేపట్టునందురా - శాస్త్రము విధించిన
సతీపతి ధర్మముల నుల్లంఘించి శ్రాద్ధములేక మృతదినము
దాటినచో ఆమెకు కోటి జన్మములవరకు చండాలత్వము ప్రా
ప్తించునని శాస్త్రము వచించుచున్నదిగాన పతితురాలగును.

17. మఱియు ఒకపతి మరణించి మఱియొకనిని జేప
ట్టిన యామె విధవయా? సుమంగలియా? పతియున్నాడుగాన
విధవకాదు. పతి చనిపోయినందున సుమంగలి యనుటకును
వీలులేదు. మఱియు వివాహము జేసుకొనువానికి సగోత్ర క
న్యావివాహము యుక్తముకాదు. ఒక కన్య భారద్వాజ సగో
త్రమందుద్భవించి కౌండిన్య గోత్రికుని తొలుత వివాహమా

ద్భవస్య సగోత్రా? యద్వా కౌణ్డిన్య గోత్రోద్భవస్య?
నాద్యః పక్షః, పితృగోత్రం త్యక్త్వా భర్తృగోత్రం ప్రవిష్ట
త్వాదస్యాః. నాన్త్యః, కౌణ్డిన్యగోత్రేఽస్యా అనుద్భవాత్.
అథ యద్యేనామన్యః కాశ్యపసగోత్ర ఉద్వహతి తర్హి
పుత్రోఽస్యాః పితృతః కాశ్యపసగోత్రః, మాతామహతో
భారద్వాజసగోత్రః, మాతుః ప్రథమభర్తృతః కౌణ్డిన్యసగో
త్రశ్చ భవతి. న చేష్టాపత్తిః, పితృపుత్రయోః మాతృప్ర
థమభర్తురస్య చ విగోత్రత్వాయోగాత్.

18. అథైతద్దోషపరిహారాయ యది భర్తృమరణా

జేసికొనుడు. పతి మరణించెను. అప్పుడామె భారద్వాజ గో
త్రికురాలా? కౌండిన్య గోత్రికురాలా? తండ్రి గోత్రము
విడచి పతిగోత్రమున ప్రవేశించినందున భారద్వాజ గోత్రికు
రాలు కాదు. కౌండిన్య గోత్రమున జన్మింపలేదుగాన కౌండి
న్యగోత్రికురాలును కాదు. ఇక నీమెను కాశ్యపస గోత్రికుడైన
మఱియొకడు వివాహము జేసికొనెనను కొందము. ఆమె పుత్రు
నకు గోత్రమేది? తండ్రివలన కాశ్యపసగోత్రము, మాతా
మహునివలన భారద్వాజ గోత్రము, తల్లియొక్క మొదటి
భర్తవలన కౌండిన్య గోత్రమున్ను సంక్రమించును. ఇది స
మ్మతము కాదు. తండ్రి కొడుకులకు- తల్లియొక్క మొదటిపతికి
సైతము వేర్వేరు గోత్రము లుండుట కర్మ కాండకు విరుద్ధము.

18. ఈ దోషము తొలగుటకై పతి మరణింపగనే

వ_న్తరం విధవాయా భర్తృగోత్రనివృత్తిరిత్యుచ్యతే తర్హి ప్రథమవివాహాత్పితృగోత్రాన్నివృత్తా భర్తృగోత్రాన్నివృత్తా చేయం విధవా గోత్రశూన్యైవేత్యనుద్వాహ్యైవ. నాపి భర్తృమరణాద్భర్తృగోత్ర నివృత్తి రితి వక్తుంశక్యతే. అశాస్త్రీయత్వాత్తద్వచనస్య.

19. నను విధవా యేన దయాళునా పుత్రీత్వేన స్వీక్రియతే తస్య గోత్రం భజత ఇతి చేన్నైతమ్. అనూఢాయాః కన్యాయా ఏవ స్వీకార్యత్వం న తు విధవాయాః. న హి కస్మైచిద్దత్తాం నారీం పునరన్యస్మై దాతుం కోపి స్వీకు

అతనితోబాటు ఆతని గోత్ర సంబంధముకూడా నశించునని చెప్పుదమా? అట్లైన మొదటి వివాహమున తండ్రి గోత్రముపోయి, పతి మరణింపగనే ఆతని గోత్రమునుగూడా కోల్పోయిన విధవరాలు గోత్ర శూన్యయగును. గోత్రములేని కన్య వివాహ యోగ్యురాలు కాదు. అదియుగాక పతితోబాటు గోత్రము నశించునని యెవరుచెప్పిరి? అది శాస్త్రీయముకాదు.

19. ఎవరైన దయామయుడు విధవరాలినిజూచి జాలిపడి తనకు పుత్రికగా స్వీకరించిన నతని గోత్ర మామెకు సంక్రమింపవచ్చు నందురా! అదియుజెల్లదు. పెండ్లికాని కన్య నెప్పుడు తీసుకొనదగును కాని విధవరాలిని పెంచుకొనుట ధర్మము కాదు. ఒకనికిచ్చిన కన్యను మఱియొకని కిచ్చుటకై యెవరును స్వీకరింపరుగదా! మఱియు విధవరాలిని దానముచేయు

ర్యాత్. కిఞ్చ విధవాయా ఆతురభావాదేవ ప్రతిగృహీతు శ్చాప్యభావః,

20. న చ విధవా స్వయమేవ కఞ్చిత్పితృత్వేనాశ్రయత ఇతి వాచ్యమ్. పితృభర్తృ వంశద్వయపరిత్యాగస్య వంశాన్తరస్వీకారస్య చాయుక్తత్వాత్. ఏవముభయతో భ్రష్టాయా స్తస్యా అకులీనత్వేన దుష్టత్వాచ్చ ఇతి. నను కిమాభిరనుపపత్తిభిః యథా పురుషః తథా నార్యపియథేచ్ఛం విహరతామితి చేన్నైతదమ్, పురుషస్య భార్యామృతౌ

వారెవ్వరును లేనందున స్వీకరించువాడును లేడని తేలుచున్నది.

20. ప్ర:— వితంతువు స్వయముగనే ఒకని తండ్రిగా స్వీకరింపగూడదా?

ఉ:— తండ్రివంశమును పతివంశమును వదలుకొని వేరొక వంశమున ప్రవేశించుట యుక్తముకాదు. ఇట్లు రెండువంశములనుండి భ్రష్టురాలైన యీమె వంశవిహీనయై దుష్టురాలగును.

ప్ర:— ఈ దోషములతో బనియేమి? పురుషునివలె స్త్రీయును స్వేచ్ఛగా నేల విహరింపరాదు?

ఉ:—అటుల పోల్చుటకు వీలులేదు. పురుషునకు భార్య మరణించిన మఱియొక కన్యను వివాహమాడుటలో పైదెల్పిన దోషము లెవ్వియు పొసగవు. వితంతువు మఱియొకని జే

భార్యాన్తరస్వీకారే న దర్శితా అనుపపత్తయస్సంభవన్తి. విధవాయాస్తు భర్త్రన్తరస్వీకారే సంభవన్తీతి మహాద్వైషమ్య ముభయోః.

21. కిఞ్చ యది స్త్రీపురుషయోస్సామ్యం తర్హి సధవాపి సత్యేకస్మిన్ భర్తరి భర్త్రన్తరం స్వీకుర్యాదేవ. పురుషో హి సత్యాం భార్యాయాం భార్యాన్తరం స్వీకరోతి. తత్ర వన్ధ్యాత్వాదిదోషదర్శనాత్. నను నిష్పక్షపాతత్వాదీశ్వరః స్త్రీపురుషయోరుభయోరపి సమమేవవిధిం విహితవాన్. స ఏవ పరాశరేణాప్యుక్తః "నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ పఞ్చస్వాపత్సు నారీణాం పతిరన్యో

పట్టినలెనన్న నాదోషములన్నియు నావరించును గాన స్త్రీపురుషులలో జాల తారతమ్యము కలదు.

21. మఱియు స్త్రీపురుషులు సమానమందు రేని స్త్రీలుభర్తయుండగ మఱియొకని బెండ్లాడవచ్చును, పురుషులు సంతానము లేకుండుట మున్నగు దోషములవలన భార్యయుండగ మఱియొక స్త్రీని పెండ్లాడుట లోకవిదితము.

ప్ర:— ఈశ్వరుడు నిష్పక్షపాతముగ స్త్రీ పురుషులకు సమానముగనే ధర్మము విధించెను. పరాశరుడా ధర్మమునే యీక్రింది విధముగ వ్రాసెను. ఏమన—భర్త కనబడకుండుట—మరణించుట సన్న్యసించుట నపుంసకుడగుట జాతిభ్రష్టుడగుట అను నైదువిధములగు నాపదలు వచ్చినపుడు స్త్రీలు మరియొ

విధీయతే" ఇతి. కలౌ పారాశరస్మృతిర్హి పరం ప్రమాణమ్. తస్మాత్పురుషః స్త్ర్యన్తరమివ స్త్రీ పురుషాన్తరం వివహేదేవేతి చేన్నైవమ్. యదీశ్వరో నిష్పక్షపాతస్తర్హి కిమితి విషమా సృష్టిస్తేన క్రియతే? పశ్వాదయో మూకాః కృతాః, పక్షిణః, ఖేచరాః, కృతాః, మనుష్యా వాచాలాః కృతాః, సర్పాదయస్సవిషాః కృతాః, జలం శీతలం కృతమగ్ని రుష్ణః కృతః, స్త్రీణామేవ గర్భధారణప్రసవాది వేదనాదికం విహితమ్, న తు పురుషాణామ్. "మహిష్యాం ప్రసవార్తాయాం మహిషో మదనాతురః" ఇతి వచనాత్.

కనుక వివాహమాడవచ్చునని పారాశరస్మృతి చెప్పుచున్నది. కలియుగమున నిదియే గదా ప్రమాణము! కావున పురుషునకు మఱియొక స్త్రీని పెండ్లాడినట్లు స్త్రీ మఱియొక పురుషుని పెండ్లాడుట కేమి?

ఉ:— ఓయీ! ఆలకింపుము. ఈశ్వరుడు పక్షపాతి కాడ[illegible] సృష్టిలో హెచ్చుతగ్గులేల[illegible]? పశ్వాదులు మూగవి. పక్షులాకసమున సంచరించునవి, మనుష్యులు మాటలాడు[illegible], సర్పాదులు విషపూరితములు. నీరు చల్లనిది, నిప్పు వేడిది [illegible] సృష్టింపబడెను. గర్భము, ప్రసవము — స్త్రీలకే కాని పురు[illegible] "గేదె ప్రసవ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]" [illegible] [illegible] [illegible] [illegible].

22. బహుపురుషసమవాయే స్త్రీయ ఏవ హానిర్వి హితా న తు బహునారీసమవాయే పురుషస్య కాపి హానిః, "మాసి మాసి స్త్రీణామార్తవం విహితం న తు పుంసామ్. పురుషస్యైవ రోగాదినా క్లీబత్వం విహితం న తు స్త్రీయాః. కాశ్చిత్ప్రజా నిర్ధనాః, కాశ్చిత్సధనాః, కాశ్చిద్దుర్బలాః, కాశ్చిత్ప్రబలాః, కాశ్చిన్నిరామయాః, కాశ్చిత్సామయాః. కశ్చిత్ప్రభురన్యే భృత్యాః, కాశ్చిత్సప్రజాః, కాశ్చిదప్రజాః, కిం బహునా సర్వాపి సృష్టిర్విషమైవ. అవైషమ్యే సృష్టేరేవాయోగాత్,

23. న చైవ మీశ్వరస్య వైషమ్యనైర్ఘృణ్యప్రసఙ్గః

---

22. అనేకపురుషుల సంగమమువలన స్త్రీకి హానికలదు గాని అనేకస్త్రీలపొందువలన పురుషునకుహానిలేదు. ప్రతిమాసమున స్త్రీలకే ఋతుస్రావముగాని పురుషునకు లేదు. రోగమువలన పురుషుడు నపుంసకుడగునుకాని స్త్రీకి నష్టములేదు. ప్రజలు కొందఱు దరిద్రులు-కొందఱు ధనవంతులు-కొందఱు బలహీనులు-కొందఱు బలవంతులు-కొందఱారోగ్యవంతులు-కొందఱు రోగులు-ఒకడు ప్రభువు-ఇతరులుభృత్యులు- కొందఱు సంతానవంతులు-కొందఱు సంతానహీనులు ఒకటేమి ? సృష్టియంతయు నీరీతి విషమముగా నున్నది. హెచ్చుతగ్గులు లేని యెడల సృష్టియే లేదు.

23. ప్ర:— మీ వాక్యములనుబట్టి యీశ్వరునకు బక్ష

ఇతి వాచ్యమ్, కర్మాధీనత్వాత్సృష్టేః. ఈశ్వరో హి జీవాదృష్టానుసారేణ సృష్టిం విధత్తే. తస్మాత్ పుణ్యాతిరేకేణ పురుషజన్మ సమ్పద్యతే దేహినః, పాపాతిరేకేణ తు స్త్రీజన్మ. అతో న స్త్రియాః స్వాతన్త్ర్యమ్. "పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే, పుత్రస్తు స్థావిరే భావే న స్త్రీ స్వాతన్త్ర్యమర్హతి" ఇతి స్మర్యతే.

24. న చ విధవాయా అపుత్రాయా మృతపితృకాయాస్తరుణ్యా భర్త్రన్తరమేవ రక్షకమితి వాచ్యమ్, భర్తృసోదరాత్మజోదరాదీనామేవ తద్రక్షకత్వాత్. పరాశరస్మృ

పాతము నిర్దయయు నున్నట్లు తెలియుచున్నదే!

ఉ:— కాదు. కర్మననుసరించి సృష్టి జరుగుచుండును. ఈశ్వరుడు జీవుల కర్మననుసరించి కదా సృష్టించును! కావున పుణ్యాధికమైన పురుషజన్మము. పాపాధికమైన స్త్రీజన్మము బ్రాప్తించును. అందుచే స్త్రీకి స్వాతంత్ర్యము లేదు. పసితనమున నామెను తండ్రియు, యౌవనమున భర్తయు. వార్ధకమున పుత్రుడు రక్షించునుగాన స్త్రీ స్వతంత్ర జీవనమునకర్హురాలు కాదని శాస్త్రము నుడువుచున్నది.

24 ప్ర:— ఒక స్త్రీకి పతి చనిపోవును. పుత్రులు కలుగలేదు. తండ్రియు లేడు, అట్టియెడ నామె తన రక్షణమునకై మఱియొక పతిని స్వీకరింపరాదా?

తిస్తు కృత్రిమపతివిషయా, అతఏవ పత్తావితి తత్ర దృశ్యతే పతిశబ్దో హి సమాస ఏవ ఘి సంజ్ఞః, తస్మాత్ పత్యావితి వక్తవ్యే పతావితి వచనం జ్ఞాపయతి నాయ ముద్వాహపతిః, కిన్తు అస్మా ఏనాం దాస్యామీతి పితృసంకల్పవిషయః కృత్రిమః పతిః, ఏవం విధస్యాపి మరణే ఆశౌచం విహితం

ఉ:— కూడదు, అట్టియెడ భర్తయొక్క సోదరులుగాని తన సోదరులుగాని యామెను రక్షింపవలెను.

ప్ర:— వేరొకని స్వీకరింపవచ్చునని "నష్టేమృతే" యనుచు బరాశరుడు చెప్పెనుకదా!

ఉ:— అచట పతి శబ్దమునకు వివాహమాడిన పతియని యర్థముకాదు, తండ్రి ఒకవరునకీయదలచిన యెడల వివాహము గాకముందే అతనికి పతియను పేరు వచ్చును. కాని అది కర్మకుపయోగించు పతిత్వముకాదు. అట్టి పతి దేశాంతర మేగినను నపుంసకుడైనను మరణించినను వేరొకనితో వివాహము జేయవచ్చునని పరాశరస్మృతి దెల్పుచున్నది. కాని వివాహమాడిన పతినిగూర్చి కాదు, వివాహమైన పతినిగూర్చి చెప్పిన యెడల "పత్యౌ" అని యుండవలెను, "పతౌ" అని యుండుటచే వివాహమైన పతి కాదని తెలియుచున్నది. ఇట్టివాడు మరణించినను ఆశౌచము కలదని ధర్మశాస్త్రము తెల్పుచున్నది. పెండ్లియైన పతి మరణించిన యెడల స్త్రీకి రెండవ వివాహము లేనందుననే వేదమున నిట్లు చెప్పబడినది. "ఒక్క

ధర్మశాస్త్రేషు. తస్మాదుద్వోఢృప్రయుక్తే నారీణాం న పత్యన్తరవిధిః, అతఏవ “యస్మాన్నైకాగ్ం రశనాం ద్వయోర్యూపయోః పరివ్యయతి, తస్మాన్నైకా ద్వౌపతీ విన్దతే” ఇతి శ్రూయతే.

25. న చ సమానకాలే పతిద్వయం న విన్దత ఇతి శ్రుత్యర్థ ఇతి వాచ్యమ్. సమానకాలే నార్యాః పతిద్వయప్రసక్తేరేవాభావాత్. న హ్యేకస్యాః ద్విస్వామికత్వం స

త్రాటిని రెండు యూప స్తంభములకు గట్టరు. కావున ఒక్క యువతి యిద్దరు పతులను బడయ జాలదు” అని (యూపస్తంభమనగా యజ్ఞములో బశువును గట్టెడి స్తంభము. అది పురుషునితో బోల్పబడినది. ఒక్క స్తంభమునకు పెక్కు పశువులను గట్టుట సహజముగాని ఒక్క పశువును పెక్కు స్తంభములకు గట్టుట పొసగదు. ఇట్లే ఒక్క పురుషుడు పెక్కు యువతుల పెండ్లాడవచ్చును కాని ఒక్క స్త్రీ పెక్కు పురుషుల జేపట్టరాదని వేదాభిప్రాయము.)

25. ప్ర:– ఒక్క కాలమున నిద్దరుపతుల పెండ్లాడకూడదని నా యభిప్రాయము చెప్పకూడదా?

ఉ:– ఒక్క సమయమున నిద్దరుపతుల ప్రసక్తియే రాదు. ఒక్క వనిత కిద్దఱధిపతులుండుట సంభవింపదుకదా! ప్రసక్తిలేనివిషయమును అసంభవ విషయమునుగూర్చి వేదము నిషేధింపదు. నిషేధించిన నది వ్యర్థమగును. లోకము చేతనే

వ్యాపతి. నహ్యప్రసక్తమసంభావితఞ్చ శ్రుతిర్నిషేధతి. అనర్థక్యాత్. విధవాయాస్తు సకామత్వేన భర్త్రన్తర పరిగ్రహః ప్రసక్తస్సంభావితశ్చేతి తమేవ నిషేధతి శ్రుతిః.

26. నను "ఉదీర్ష్వ నార్యభిజీవలోక మితాసుమేత ముపశేష ఏహి. హస్తగ్రాభస్య దిధిషోస్త్వమేతత్పత్యుర్జ నిత్వ మభిసమ్బభూవ" ఇతి శ్రుతేర్విధవాయా భర్త్రన్తర స్వీకార ఉచిత ఏవేతి చేన్నైనమ్. తస్యాః శ్రుతేర్భర్తృ మృతినా శోచన్త్యా నార్యా ఆశ్వాసనపరత్వాత్. యద్వా

సిద్ధించనిదానిని వేదము బోధింపనేల? ఇక విధవావివాహము నెట్లు నిషేధించెననగా ఆమెకు కామముదయించి భర్తనన్వే షించుట సంభవింప వచ్చునుగాన శ్రుతి దానిని నిషేధించినది.

26. ప్ర:— "ఉదీర్ష్వనారి" అను నొక మంత్రము విధవరాలికి వివాహము నుపదేశించుచున్నది. ఆ మంత్రార్థ మును జూడుడు— ఒక వనిత తనపతి మరణింపగా అతని శవ ముపైబడి యేడ్చుచుండెను. ఆమెనుగూర్చి "ఓనారీమణీ ప్రాణములు గోల్పోయిన పతిపైబడి యేడ్చిన నేమిలాభము. .... అని యున్నది. దీనినిబట్టి విధవావివాహము వేదసమ్మతమని యేల చెప్పరాదు?

ఉ:— ఓయీ ఆ మంత్రమునకు స్త్రీ పునర్వివాహము నందు తాత్పర్యములేదు. దుఃఖించుచున్న యువిద నోదార్చు టయే ఆ శ్రుతియొక్క తాత్పర్యము. లేదా ఈశ్రుతి యితర

యుగాన్తర విషయత్వం శ్రుతేశ్చేద్యమ్. “ఊఢాయాః పున
పునరుద్వాహం జ్యేష్ఠాంశం గోవధంతథా కలౌ పఞ్చ న కుర్వీత
భ్రాతృజాయాం కమణ్డలు” మితి వచనాత్.

27. ఏతేన “పాణిగ్రాహే మృతే బాలా కేవలం మన్త్రసంస్కృతా। సా చే దక్షతయోనిస్స్యాత్పున స్సంస్కార మర్హతి” యది సా బాలవిధవా బలాత్త్యక్తా వా క్వచిత్, తదా భూయస్తు సంస్కార్యా గృహీత్వా యేన కేనచిత్.” ఉద్వాహితా తు యా కన్యా సహ నాప్నోతి మైథు

యుగధర్మముల దెల్పుచున్నట్లు గ్రహింపవలెను. ఏల యన కలియుగమున విధవావివాహము ధర్మశాస్త్రముచే నిషేధింప బడియున్నది. 1. స్త్రీపునర్వివాహము, 2. జ్యేష్ఠునకధిక భాగము, 3. గోవధము, 4 సంతానమునకై సోదరునిభార్య నుగవయుట, 5. సన్న్యాసము ఈ యైదును కలియుగమున నిషేధింప బడినవి. దీనితోబాటు ఈక్రింది యర్థముగల ధర్మ శాస్త్ర వచనములుగూడ నితర యుగములకే జెందినట్లు సిద్ధించు చున్నది.

27. పాణిగ్రహణమునందు మంత్రసంస్కారము మాత్రము పొంది పతిసంపర్కము లేని కన్యక మరల వివాహము జేసి కొనవచ్చును. మఱియొకచో బాల్యముననే వైధవ్యము వచ్చి యను లేక భర్తచే బలాత్కారముగ విడచివేయబడినను అట్టి యామె నెవ్వరేని దగ్గఱకుజేర్చి యామెకు వివాహము జేయ వచ్చును. మఱియొక స్మృతిలో. ఏకన్య వివాహమై పతి సం

నమ్. పునర్లభేత భర్తారం యథా కన్యా తథైవసా॥ ఇత్యాది వచనాని యుగాన్తర విషయాణ్యేవేతి సిద్ధమ్.

28. నను యే యుగాన్తరేష్వేవ ధర్మాస్తే కిమితి కలావధర్మా ఇతిచేదుచ్యతే. యథా యుగాన్తరీయా గోవధాదయ ఇదానీమధర్మాస్తథైవేతి. కిఞ్చ శ్రుతి స్మృతీ ఉభే ఈశ్వరాజ్ఞే. తదుల్లఙ్ఘనాత్పురుషః పతతి. "శ్రుతిస్మృతీ మమైవాజ్ఞే యస్తే ఉల్లఙ్ఘ్యవర్తతే। ఆజ్ఞాచ్ఛేదీ మమద్రోహీ సవధ్యో నాత్రసంశయ ఇతి భగవద్వచనాత్. తే చ గోవధాదీనాం యుగాన్త

యోగమును పొందదో ఆమెమఱల నింకొకని జేపట్టవచ్చును. ఈ మొదలైన స్మృతివాక్యములు పూర్వయుగములకు జెందినవి

28. ప్ర:— యుగాన్తరములో ధర్మముగా నుండినవి కలియుగమున నధర్మములగుటకు గారణమేమి?

ఉ:— యుగాన్తరమున గోవధాదులీకాలమున నధర్మములెట్లయ్యెనో అటులనే తక్కిన ధర్మములుగూడ నిపుడధర్మములయ్యెను. మఱియు శ్రుతిస్మృతులు రెండును భగవదాజ్ఞారూపములు. వాని నుల్లంఘించిన నరుడు పతితుడగును. "వేదము ధర్మశాస్త్రము నాయాజ్ఞలు. ఎవరు వీని నుల్లంఘించి జీవింతురో ఆతడు నాయాజ్ఞనుల్లంఘించి నాకు ద్రోహమొనర్చినవాడగుచున్నాడు. అతడు వధార్హుడగును. సంశయము లేదు." అని భగవానుడు స్వయముగ జెప్పెను. గోవధమున్నగు విషయములు పూర్వయుగములందు ధర్మమనియు కలియందధర్మమనియు శాస్త్రము లెట్లు నిర్ణయించెనో అటు

శేషు ధర్మత్వం కలా వధర్మత్వఞ్చ యథాబ్రువతే తథైవా స్మాభిః ప్రతిపత్తవ్యమ్. న తు తత్ర చోదనీయమ్.

29 అథాపి యది తయో స్తాత్పర్యజ్ఞానం సన్తోష జనకం తర్హి బ్రూమః. యుగాన్తరేషు జనాః స్థిరచిత్తత్వేనాతి ప్రసఙ్గాది దోషరహితాః కలౌ తు న తథేతి తావదస్తి యుగాన్తరీయ జనతాయాః కాలియుగ జనతాయాశ్చ వైష మ్యమతిమహత్. తత్ర సతి యజ్ఞాద్ధ మాతిథ్యార్థం వరార్థఞ్చ హింసా కర్తవ్యేత్యుక్తే యుగాన్తరీయ జనాస్తేష్వేవ హింసాం కుర్వన్తి. నాన్యేషు ప్రయోజనేషు. కాలియుగాస్తు యజ్ఞ-

---

లనే మనము గ్రహింపవలెను కాని దానినిగూర్చి ప్రశ్నింప రాదు.

29. అయినను శాస్త్రికర్తల యభిప్రాయ మేమై యుండునని తెలిసికొని సంతసించు నెడల చెప్పెదము. వినుడు.

* యుగాన్తర ధర్మములకు గారణము *

పూర్వయుగముల ప్రజలు స్థిరచిత్తులై అధిక ప్రసంగ ము మున్నగుదోషములులేని వారై యుండిరి కలియుగమున నిట్లు కాదు గాన పూర్వయుగస్థులకు కలియుగ ప్రజలకుచాల తారతమ్యము కలదు. ఇట్లుండ పూర్వపు ప్రజలను గూర్చి "యజ్ఞమందు, అతిథికొఱకు, వరునికొఱకును పశుహింస జేయ వచ్చు"నని చెప్పిన నాటివారు ఆవిషయములందు మాత్రమే పశుహింస జేయుచుండిరి. కలియుగస్థు లావిధముగ కట్టుబడి యుండరు. కొంచెమవకాశము లభించినయెడల స్వేచ్ఛగా

ఞ్చ దవకాశం లబ్ధ్వా యథేచ్ఛం హింసాం కుర్వన్తి. తతః కలియుగే హింసా నిషిద్ధా.

30. అత ఏవ యజ్ఞేపి పశోరపి హింసా న యుక్తేతి పిష్టపశోరేవ హింసనం యజ్ఞే కేచిత్కుర్వన్తి. కిఞ్చ యథావిధి గోమేధాదికం కర్తుమప్యేతే న శక్నువన్తి.

31. అపి చ యుగాన్తరేష్వపి మాంస భక్షణం కర్తవ్యమితి న నియతమ్. కిన్తు మాంసత్యాగ్యే వోత్తమః. యస్తు మాంసం త్యక్తు మశక్తస్తప ఆదినా తద్భక్షణ జన్య దోష

హింసజేయ సమకట్టుదురు. అందుకై కలియుగమున "హింస" బొత్తుగా పనికిరాదని నిషేధించిరి.

30. కావుననే యజ్ఞముందుగూడ నిపుడు పశుహింస పనికిరాదనియు "పశువునకు బదులు పిండితోజేసిన పశువు నుపయోగించుట కర్తవ్యమని కొందఱు పండితు లావిధముగ జేయుచున్నారు. మఱియు పశుహింసయే యజ్ఞమున గర్తవ్య మని తలచువారు గూడ "గోమేధము"ను యథావిధిగా చేయ జాలకున్నారు.

31. మఱియు పూర్వ యుగములందైనను మాంస భక్షణము చేసితీరవలెనని లేదు. మాంసము విడచుటే ఉత్తమముగా బరిగణింప బడెను. మాంసము విడుచుటకు చేతగాక ఆదోషమును తపస్సుచేనివారించుకొనుటకు సమర్థుడైన వానిని గూర్చి మాంస భక్షణ మంగీకరింప బడెను. అప్పుడైనను ఈ యీ మాంసము తినవలెనని శాస్త్రము విధింపలేదు. "నీకు

నిరాకరణ క్షమశ్చ. తస్య యజ్ఞాదిషు మాంస భక్షణం పతి
సక్షుణ్ణా విధినోక్తమితి సర్వదాప్య హింసైవ పరమః ధర్మః.

32. ఏవం యుగాన్తరేషు సౌత్రామణ్యాం మద్యపా
నం విహితం యది తత్కలియుగేపి విధీయేత తర్హి సర్వదాప్యే
తే మద్యం పిబేయుః. కిఞ్చ మద్యపాన జన్యం మదం నైతే
నిరోద్ధుం క్షమా ఇతి చ కలియుగే మద్యపానం నిషిద్ధమ్.
ఏవం యది విధవోద్వాహస్య కలియుగే విహితత్వం తర్హ్యేతే
విధవా మక్షతయోనిమేవ కేవలం నోద్వాహేయుః, కిన్తర్హి

మాంస భక్షణేచ్ఛ కలదేని ఈయా జంతువుల మాంసమున
కంటె మఱియొకటి భుజింపరాదు." అని శాసించెను. అట్టియెడ
తాను నియమించిన జంతువులకంటె వేరైనవి తినఁగూడదనుట
శాస్త్రాశయముగాని తానునియమించినవి తినవలెనని శాస్త్రా
శయముకాదు. కావున నన్నియుగములందును అహింసయే
ఉత్తమ ధర్మము.

32. ఇట్లే సౌత్రామణి యజ్ఞమునందు మద్యపానము
జేయవలెనని పూర్వయుగములలో విధించినటుల కలియుగ
మునగూడ విధింపబడెనేని ప్రజలు నిత్యము మద్యపానము
జేయుగలరు. మఱియు మద్యపానమువలన గలిగెడు మదమును
నివారించుకొను శక్తి నేటి ప్రజలకుండఁబోదని కలియుగమున
నిది నిషేధింప బడెను. ఇట్లే పతి సంపర్కమెఱుగని విధవ
రాలికి మాత్రము పెండ్లిచేయవచ్చునని యవకాశ మిచ్చిన
యెడల కలియుగ ప్రజలంతటితో నూరుకొనరు. పతి సంప

క్షతయోనిమపి హింసిత గర్భామపి సపుత్రామపి చోద్వాహేయుః. సకామాయాహి విధవాయాః పునరుద్వాహేఽధికార ఇతి విధవోద్వాహమతానుయాయినాం ప్రలాపః.

33. నచైవ మక్షతయోన్యా విధవాయా ఉద్వాహోఽస్తు కలియుగే ఇతివాచ్యమ్. దర్శితాతిప్రసఙ్గమూలక్ష్యా యది స్మృతికర్తృభిః కలియుగే విధవోద్వాహో నిషిద్ధో నాభవిష్యత్తర్హి విహితోఽభవిష్యత్. తస్మాద్యది సకామత్వేన విధవాయాః పునరుద్వాహవిధిస్తర్హి తేనైవ

ర్భము పొందినను గర్భములు పోగొట్టుకొనినను సంతానము కలిగినను సరియే ఆమెకు వివాహము చేయగలరు. మఱియు ఆమెకు కామ ముండినగదా వివాహ మొనర్చుట. అని విధవా వివాహ మతము వారనుచుందురు.

34. ప్ర:- గర్భాధానము గాక పూర్వమే వైధవ్యము పొందిన కన్యలకు (అక్షతయోనులకు) మాత్రము కలియుగమున వివాహము జేయవచ్చునని చెప్పరాదా?

ఉ:- అవకాశ మిచ్చిన యెడల అక్షతయోని వివాహముతో తృప్తిజెందక నేటి ప్రజలు సంతానవతికిగూడ వివాహము జేయుదురని తలచి కలియుగమున నెట్టి సందర్భమున నైనను స్త్రీకి రెండవ వివాహములేదని శాస్త్రకర్తలు నిర్ణయించిరని పూర్వమే తెల్పితిని. అట్టి నిషేధము లేకుండిన యెడల అక్షతయోని వివాహము జేయవచ్చునని అంగీకరింపవలసి యుండెడిది. కామమున్నందున వివాహము చేయవలె

భర్తృస్త్రర పరిత్యాగ పూర్వక దృఢగాత్రమ్లేచ్ఛాది పతి
గ్రహవిధిశ్చ. తస్మాత్కలియుగే విధవోద్వాహానయుక్తః
తత్కర్తారశ్చ జాతిభ్రష్టాస్సాన్వయాః పతితా ఏవ. అత ఏవ
తస్య శిష్టాపరిగ్రహః. "మహాజనో యేన గతస్సపన్థా" ఇతి
హిస్మర్యతే. ఏవం శిష్టాచారాభావాచ్చ విధవోద్వాహా
నకర్తవ్య ఆస్తికేన.

34. తథా సముద్రయానఞ్చ కలౌ నిషిద్ధమ్. యుగా
న్తరేషు హి భోజనమ్పానఞ్చాకృత్వా బహూని దినాని జనాః
ప్రాణాన్ధర్తుం శక్తాః. ఇదానీన్తు నతథా. తతశ్చ సముద్రయా
యినా మధునా జాత్యన్తరైస్సహాభోజనాదికం ప్రాప్తమ్.

సందుమూ, భర్త యున్నను కామము శమింపని పక్షమున
దృఢకాయుడైన మ్లేచ్ఛుని వరింపవచ్చునని యేలయనరాదు.
కావున ఎట్టి పరిస్థితి యందును కలియుగములో వితంతుస్త్రీకి
వివాహము లేదు. ఈవిధి నతిక్రమించి చేయువారు కులభ్రష్టు
లై తమ వంశములతోసహా నరకమున బడుదురు. మహాజను
లు వర్తించిన మార్గమే అనుసరింప దగినదని ధర్మశాస్త్రజ్ఞు
లు చెప్పుదురు. మఱియు విధవావివాహమును శిష్టులాచరింప
లేదు. కావునను ఆస్తికున కది కర్తవ్యము కాదు.

34. ఇట్లే సముద్రముపై బ్రయాణము సేయుటయు
గలియుగమున నిషేధింప బడినది. పూర్వయుగముల విషయ
మేమనిన నాటి ప్రజలు అన్నోదకములనుమాని చాల దినము
లు జీవించుటకు సమర్థులై యుండిరి. ఇప్పుడటులగాదు. అందు

సముద్ర ఏవ మలమూత్రాది ప్రక్షేపణం ప్రాప్తమ్. తద్ధి యుక్తమ్ "నాప్సు మూత్ర పురీషం కుర్యాత్" ఇతిశ్రుతేః. వర్ణాశ్రమ విభాగరహిత హూణాదిమ్లేచ్ఛ దేశప్రాప్తిశ్చ. తత్రహి భోజనం చణ్డాల వాటికాయామివ పాతిత్యావహమ్. గోమాంస భుజో హి తే.

౩౫. కిఞ్చ యస్స్వయంపాక కరణా సమర్థస్స తత్ర హూణాద్యన్నమేవ భుఙ్క్తే. మాతా పిత్రాది శ్రాద్ధాని చ పరిత్యజతి. న హి తత్ర శ్రాద్ధభోక్తారో బ్రాహ్మణాస్సన్తి. అస్మా

వలన ఈకాలమున సముద్రముపై బయనించువారికి ఇతరజాతి వారలతో గలసి భుజించుట తప్పనిసరి యైనది. మలమూత్రములను సముద్రమందే విసర్జించుటయు దటస్థించు చున్నది. ఇది యక్రమము. జలమందు మూత్ర పురీషముల విసర్జించ రాదని వేదము నచించుచున్నది. మఱియు వీరికి వర్ణాశ్రమ ధర్మములులేని హూణాదుల నివాసమైన మ్లేచ్ఛదేశనివాసము గూడ దటస్థించు చున్నది. అచట భుజించుట చండాలవాటిక యందుభుజించుటతో సమానము. ఏలయన వారు గోమాంస భక్షకులై యున్నారు.

౩౫. మఱియు ఆదేశముల కేగినవాడు స్వయముగ వంట చేసికొన జాలనిచో వారియన్నమే తినవలసి వచ్చును. తలిదండ్రుల శ్రాద్ధమునుకూడా విడచి పెట్టును. శ్రాద్ధము పెట్టుదమన్నను అచట బ్రాహ్మణ భోక్తలు లభింపరు. ఇచట నుండి వెళ్ళిన బ్రాహ్మణులు లేరా యనిన వారు ఇదివఱకే

ద్వీపాంతరగతాశ్చ బ్రాహ్మణా అపి భూత పూర్వగత్యా హి పతితాః. తస్మాత్సముద్రయాతుః స్వీకారో న యుక్తః.

36. న చైవం సేతు స్నానార్థం సముద్రయానం కృత వతః స్వీకారోప్యయుక్త ఇతి వాచ్యమ్. తత్ర ఉక్త దోషా భావాత్. సేతుస్నానేన సర్వ దోష ప్రహాణాత్ త్రికూప ఖానకన్యాయ ప్రవృత్తేశ్చ.

37 నను యథా కశ్చిచ్చోరో రాజ శాసనాద్బద్ధి కృతో జాత్యంతరీయాన్నం భుక్తవానపి శిక్షావసానే పునః ప్రాయశ్చిత్తేన శోధితస్సన్ స్వం కులం ప్రవిశతి ద్విజః, ఏవం

పతితులై యుందురు, కావున సముద్రమున కవ్వలనున్న దేశములందు నివసించినవాడు సంఘములో స్వీకరింప దగిన వాడుకాడు,

36 ప్ర:- అటులైన సేతు స్నానము జేయుటకై సముద్రముపై బయనించువారు కూడా బహిష్కరింప దగిన వారగుదురా?

ఉ:- కాదు. పై దెల్పిన దోషములు వీరికి వటస్థింపవు. మఱియు సేతుస్నానమువలన సమస్త పాపములు దొలగును. గాన బావి త్రవ్వించిన వానికెట్లు దోషములంటవో అటులనే వానికిని సముద్రము దాటిన దోషముండదు.

37. ప్ర:- ఒక దొంగ రాజశాసనము వలన శిక్షింప బడినపుడు కారాగృహమున జాత్యంతర భోజనము చేసినను శిక్షయైన పిమ్మట ప్రాయశ్చిత్త మొనర్చుకొని తమ జాతిలో

సముద్రయాయిన్యపి ప్రాయశ్చిత్తేన శుద్ధ్యత్యేవేతి చేన్నైవమ్.
చౌర్యస్య తత్ర బుద్ధిపూర్వకత్వేపి జాత్యన్తరీయాన్నస్య రాజ
శాసన ప్రయుక్తత్వాద్భవతు తస్య ప్రాయశ్చిత్తవిధిః. సము
ద్రయాయినా తు బుద్ధి పూర్వకమేవ జాత్యన్తరీయాన్నభుగితి
నాస్య ప్రాయశ్చిత్తవిధిః

38. కిన్తు కృతప్రాయశ్చిత్తోపి చోరబ్రాహ్మణః శిష్టా
పరిగృహీత ఏవ. యద్యేనం ద్వీపాన్తరం గత్వా పునరాగ
తోపి సముద్రయాయీ ద్విజః ప్రాయశ్చిత్త వశాత్పునః స్వ
కులం ప్రవిశేత్, తర్హి క్రైస్తవం యావనం వా మతం ప్రవి

ప్రవేశించినట్లు సముద్రయానము చేసినవాడుగూడ స్వదేశ
మునకు వచ్చిన పిదప ప్రాయశ్చిత్తము చేసికొనిన పరిశుద్ధుడు
కాడా ?

ఉ:- వీరిద్దరిలో భేదము కలదు. దొంగతనము బుద్ధి
పూర్వకముగా జేయబడినను అటుపై దటస్థించు జాత్యన్తర
భోజనము బలాత్కారముగా సంభవించును. సముద్రయానము
విషయ మటులకాదు. అతడు బుద్ధిపూర్వకముగనే జాత్యన్తర
భోజనము చేయుచున్నాడు. కాన నతనికి ప్రాయశ్చిత్తము
లేదు.

38. మఱియు ప్రాశ్చిత్తము చేసికొనినను చోరుడగు
బ్రాహ్మణుని శిష్టులు స్వీకరింపరు. ఇట్లే ద్వీపాన్తరమునకేగిన
బ్రాహ్మణుడును ప్రాయశ్చిత్తముచే పరిశుద్ధుడైన పక్షమున
క్రైస్తవ మహమ్మదీయమతములు స్వీకరించి తరువాత

ష్టోప ద్విజః ప్రాయశ్చిత్త వశాత్ పునః స్వకులం ప్రవిశేదేవ. నహ్యేవం కులభ్రష్టస్య క్వాపి ప్రాయశ్చిత్తం దృశ్యతే.

39. స చ సముద్రయాయీ ద్విజోపి సిద్ధాన్నోదకః క్షీరపాయీ భవత్యేవాపతిత ఇతి వాచ్యమ్. యది చణ్డాల వాటికాయాం వసన్ క్షీరపాయీ ద్విజోఽపతితస్స్యాత్తర్హి యమపతితస్స్యాత్ కిఞ్చ ద్వీపాన్తరే వసన్నయం స్నాన సన్ధ్యాదికం కరోతి వా నవా? ఆద్యే హూణా ద్యాక్రాన్తస్య తజ్జలస్య కథం స్నానాచమనార్హతా? నహి చణ్డాల స్పృష్ట జలం ద్విజ ఇహ స్పృశతి. ద్వితీయే కథన్తస్యా పాతిత్యమ్? కర్మభ్రష్టో హి పతతి.

ప్రాయశ్చిత్తము జేసికొనిన బ్రాహ్మణుడును పరిశుద్ధుడేయగు వలసివచ్చును. కులభ్రష్టుడైనవానికెచటను ప్రాయశ్చిత్తము లేదు.

39. ప్ర:- పాశ్చాత్యదేశములకేగిన బ్రాహ్మణుడైనను అన్నోదకములమాని క్షీరమును మాత్రము సేవించి జీవించు నెడల పతితుడెట్లగును?

ఉ:- అట్లయిన క్షీరముసేవించుచు చండాలవాటికలో నివసించినను దోషములేనిపక్షమున సముద్రయాయికి దోషము లేదనవలెను.

ఇదియుగాక— ద్వీపాంతరములో నివసించిన యితడు స్నాన సంధ్యాదుల నొనర్చునా లేదా? చేయునందుమా— హూణాదిమ్లేచ్ఛులచే నాక్రమింపబడిన అచటినీరు స్నానము

40. నను అర్థార్జనార్థం సముద్రయాన ద్వీపాన్తర గమనాదికం కర్తవ్య మేవేతిచేత్ తర్హి కామోపభోగార్థం మ్లేచ్ఛ హూణాద్యఙ్గనా సంభోగః కర్తవ్య ఏవ.

అతఏవోవాచ మనుః— "అకుర్వన్విహితం కర్మ నిన్దితఞ్చ సమాచరన్, ప్రసజ్జంశ్చేన్ద్రియార్థేషు నరః పతన మృచ్ఛతి" ఇతి.

41. ఏవంస్త్రీణాం ద్విజేతరాణాఞ్చ వేదాధ్యయనాదిక మయుక్తమ్. "స్త్రీశూద్ర ద్విజ బన్ధూనాం త్రయీ నశ్రుతిగోచ" రేతి వచనాత్. న చ మైత్రేయ్యాద్యా నార్యః

నకు ఆచమనమునకు నెట్లుతగియుండును? చండాలురు తాకిన జలమిచట ఉపయోగింపబడదుగదా! స్నాన సంధ్యలు మానుసందురా—, అటులైన కర్మభ్రష్టుడై పతితుడయ్యెను.

40. ప్ర:- ధనార్జనమునకై సముద్రయానము ద్వీపాంతర నివాసము మున్నగునవి దోషావహము లెట్లగును?

ఉ:— అటులైన కామోపశమనమునకై మ్లేచ్ఛ హూణాదిస్త్రీలను భోగించుటయు దోషావహము కాదనవలెను. ఇదియసంగతము. మనుస్మృతిచూడుడు:- "శాస్త్రము విధించిన పనులజేయకున్నను, నిషేధించినవానిజేసినను, ఇంద్రియములకు లోబడి సంచరించినను మానవుడు పతితుడగును."

41. ఇట్లే స్త్రీలకు శూద్రులకు వేదాధ్యయనము తగినదికాదు. "స్త్రీలకు శూద్రులకు భ్రష్టులైన ద్విజులకును

కృత వేదాధ్యయనా ఇతి వాచ్యం! యుగాన్తరే స్త్రీణాం తత్సత్త్వాత్. ఉపనీతస్య హి వేదాధ్యయ నాధికారః స్త్రీణా ఞ్చోపనయనాభావా చ్ఛూద్రాదీనామివ వేదాధికారాభావః

42. న చ యుగాన్తరేపి స్త్రీణా నోపనయన మితివాచ్యమ్. "పురాకల్పేషునారీణాం మౌఞ్జీబన్ధన మిష్యతే" ఇతి. పూర్వయుగేషు తత్సత్త్వాత్. నచైవ మధునాపి స్త్రీ శూద్రాదీనా ముపనయనం కుర్మ ఇతివాచ్యమ్. శాస్త్రా భావాత్, ఆచారాభావాచ్చ. ఏవం దేవరాచ్చ సుతోత్పత్తిః కలౌ నిషిద్ధా. యుగాన్తరే తు సాస్తి.

వేదము వినదగినది కా"దని శాస్త్రవచనము దెల్పుచున్నది.

ప్ర:- మైత్రేయి మున్నగుస్త్రీలు వేదాధ్యయన మొనర్చియుండలేదా?

ఉ:- పూర్వయుగమున వారొనర్చియుండిరి. ఉపనయన మైనగాని వేదము జదువరాదు. స్త్రీలకుపనయనము లేదుగాన శూద్రులవలె వీరికిని వేదాధికారము లేదని గ్రహింపవలెను.

42. ప్ర:- ఇతరయుగములందును స్త్రీలకుపనయనము లేదుగదా!

ఉ:- "పూర్వయుగములందు స్త్రీలకుపనయన మున్నట్లు "పురాకల్పేషు" అనుప్రమాణము తెల్పుచున్నవి. కావున అపుడు స్త్రీలకుపనయనముండెను.

ప్ర:- అటులైన నిపుడును చేయరాదా?

ఉ:- ఈయుగమున విధింపబడలేదు. అట్టియాచారము

43. "విధవాయాం నియుక్తస్తు ఘృతాక్తో వాగ్యతో నిశి। ఏకముత్పాదయేత్పుత్రం న ద్వితీయం కథఞ్చ" నేతి వచనాత్. అయఞ్చ నియోగః కలియుగే దుష్కర ఇతి నిషిద్ధోఽపి. "నియుక్తౌ యావిధిం హిత్వా వర్తేయాతాం తు కామతః। తావుభే పతితౌ స్యాతాం స్నుషాగ గురుతల్పగౌ" వితి—నియోగ విధ్యతిక్రమే దోషాత్.

44. వస్తుతస్తు యుగాన్తరేష్వయం గర్హిత ఏవ. అయం ద్విజైర్హి విద్వద్భిః పశుధర్మో విగర్హితః। మనుష్యాణా మపి ప్రోక్తో వేనే రాజ్యం ప్రశాసతీతి వచనాత్. వేన ఇతి

కూడలేదు. ఇట్లే భర్త మరణించినపిదప మరదివలన సంతానము కనుట కలియుగమున నిషేధింపబడెను. పూర్వయుగములలో నుండెను.

43. పుత్రుని గల్గించుటకై వితంతువును పొందువాడు భోగేచ్ఛను చంపుకొని ఒకవంశమును నిలువబెట్టుటయను పరమార్థదృష్టి గల్గియుండవలెను. ఈభావమును సూచించుచు అతనికి కొన్ని నియమములను మనుస్మృతి శాసించియున్నది. "సంతానమునకై విధవరాలియందు నియమింపబడినవాడు రాత్రియందు ఆమెతో గూడుటకుముందుగ శరీరమంతటిని నేతితో పూసికొనవలెను. మౌనవ్రతము ధరింపవలెను ఇట్టి నియమములునహించి ఒక్కపుత్రుడు పుట్టువఱకు మాత్రమే చేరవలెను. రెండవవానికై యెప్పుడును ప్రయత్నింపరాదు." ఈయేర్పాటు కలియుగమున నిషేధింపబడెను. పైదెల్పిన

కశ్చిద్దుష్టః ప్రభుః. నహిదాసీం విధవాం భ్రాతృజాయాం భుక్త్వానేన పాపీయసా ఘృతాక్తత్వాదికం క్రియతే. ప్రత్యుత పతిత్వఞ్చ అవశ్యం భవతీతి వక్తుమశక్యా. తథా శిష్యస్య గురుదారేషు గురువద్వృత్తిశీలతా యుగాన్తరేష్వస్తి. కలౌ తు నిషిద్ధా. గురువదితి తత్రైవేతి వతిః. గురోరివ గురుపుత్రస్యాపి పాద వన్దన కేశ ప్రసాధనాది శుశ్రూషాం న కుర్యాదిత్యర్థః. అతిప్రసఙ్గ దోషాదేవ. చలచిత్తో హి కాలియుగే జనః.

45. నను యుగాన్తరేషు గురుతల్పగమనం యుక్తమేవ. చన్ద్రేణ తారాయా ఉపభుక్తత్వాదితి వాచ్యమ్. యుగాన్తరేష్వపి తదయుక్తమేవ. చన్ద్రస్తు మహానుభావో

నియమములనుల్లంఘించి వారిష్టము కామముతో సంచరించిన యెడల పతితులగుదురు. కోడలిని గురుభార్యను రమించినంతటి దోషము వారికి సంక్రమించుననియు మనుస్మృతి దెల్పుచున్నది.

44. నిజమారయ పై దెల్పిన విధవాసంతానయత్నము పూర్వకాలమందును నిందింపబడియేయున్నది. ఇది పశుధర్మమని విద్వాంసులు దూషించిరనియు, వేనుడు రాజ్యపాలన మొనర్చుచుండగా నీ పశుధర్మములను మానవులందు ప్రవేశ పెట్టబడెననియు మనుస్మృతి దెల్పుచున్నది. "వేనుడు" ఒక దుష్టరాజు ఈకాలమున సోదరపత్నిని గూడువాడు శరీరమునకు నేయి పూసికొనుట మున్నగు నియమముల బాటింపడుకదా! మఱియు పుత్రుడు కలుగునను నమ్మకముకూడ చెప్పజాలము.

నోదాహరణమర్హతి కృష్ణవత్. అథవా తస్మాదేవ పాతిత్యా
చ్చన్ద్రస్య క్షయకళఙ్కప్రాప్తిః.

46. కిఞ్చ యుగాన్తరేష్వపి వ్యభిచారసామాన్య మేవ
దృష్టమ్. దైవికాదీశ్వర రేత స్సఙ్గ దోషాద్ధి కృత్తికాః షట్పతి
భిస్త్యక్తాః. మానసికాదేవ వ్యభిచార దోషాజ్జమదగ్నినా
భార్యా ఘాతితా. గౌతమాయి తేన్ద్ర సంసర్గాదప్యహల్యా
గౌతమ్యేన పాషాణప్రతిమా కృతా. దేవరాజశ్చ నానా భగీ

ఇట్లే గురువునకు శుశ్రూష జేసినటుల గురుపత్నికిగూడ పాద
వందనము తలదువ్వుట మొదలైన శుశ్రూష జేయవలెనని
పూర్వయుగములలో శిష్యునకు నియమముగలదు. అది కలి
యుగమున నిషేధింపబడెను. అందుకు కారణముగూడ అతి
ప్రసంగము జరుగునను భయమే కలియుగప్రజలు మనో
నిగ్రహము లేనివారుగదా!

45. ప్ర:— చంద్రుడు తారతో రమించుటంజేసి
పూర్వయుగములందు గురుభార్యాగమన మంగీకరింప బడె
నని చెప్పరాదా?

ఉ:— పూర్వమునగూడ నిది దోషమే. మహానుభావు
డైన చంద్రుని కృష్ణుని నుదాహరించుట యుక్తముకాదు.
అటుజూచినను చంద్రుడుగూడ నమ్మహాపాపమువలన క్షయ
రోగముచే కళంకితుడయ్యెను.

46. ఇతరయుగములలో జరిగినదిగూడ వ్యభి
చారముగనే పరిగణింపబడినది. ఈశ్వరుని రేతస్సు విధివశ

కృతః తథా "అక్షైర్మాదేవీ" ఇతి శ్రుతేర్ద్యూతమపి నిషిద్ధమ్.

47. న చ ధర్మరాజాదిభిః కృతమితి వాచ్యమ్! మహానుభావానాన్తేషామిహానుదాహర్తృత్వాత్. యద్వా-ద్యూతానుష్ఠానాదేవ నలధర్మరాజాదీనాం రాజ్యభ్రంశాద్యనర్థప్రాప్తిః.

48. అథ ద్విజవంశజాయాః కన్యాయా రజస స్సన్దర్శనాత్ప్రాగేవ వివాహః కార్యః. "త్రింశద్వర్షో వహేత్క-

---

మున కృత్తికాతారలందు సంక్రమించినందున వారార్గురును తమపతులచే బరిత్యజింపబడిరి జమదగ్నియొక్క భార్య రేణుక పరపురుషుని మనసుచే కామించినమాత్రమున పతిచేసంహరింపబడెను. గౌతమి వేషమునవచ్చిన యింద్రుని గవయుటచే నహాల్య పాషాణమగునట్లును ఇంద్రుడు శరీరమంతయు భగములగను శాపముపెట్టబడెను. ఇట్లే జూదిమాడకూడదని వేదము శాసించుచున్నందున అదియు నిషిద్ధము.

47. ధర్మరాజాదులు జూదమాడ లేదా? యందురేమో. వారుమహానుభావులు గాన వారివిషయము ముడుగరాదు. లేదా నలధర్మరాజాదులకు గూడ జూదమాడుటంజేసియే రాజ్యభ్రష్టత మున్నగు నిక్కట్లు పెక్కు గలిగెను.

* వి వా హ వ య స్సు *

48. ఇక వివాహ వయస్సును గూర్చి చర్చింతము. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు తమ పుత్రికలు ఋతుమతులు కాకముందే వివాహముచేయవలెను. వధూవరులవయస్సును

న్యాం హృద్యాం ద్వాదశ వార్షికీం । త్ర్యష్టవర్షోఽష్టవర్షాం వా ధర్మే సీదతి సత్వర ఇతి మను వచనాత్. న చ కామ మామరణాత్తిష్ఠేద్గృహే కన్యర్తుమత్యపి। న చైవైనాం ప్రయచ్ఛేత్తు గుణహీనాయ కర్హిచిత్. త్రీణి వర్షాణ్యుదీక్షేత కుమార్యృతుమతీ సతీ। ఊర్ధ్వన్తు కాలాదేతస్మాద్విన్దేత సదృశం పతిమ్॥ అదీయమానా భర్తార మధిగచ్ఛేద్యది స్వయం। నైనః కిఞ్చి దవాప్నోతి న చ యం సాధిగచ్ఛతి। ఇతి మను

గూర్చి మనువు ఇట్లు తెల్పుచున్నాడు. ముప్పదేండ్ల వరుడు పన్నెండు వత్సరముల కన్యను చేపట్టవలెను. ఇరువదినాలు గేడుల వరుడు ఎనిమిది వత్సరముల కన్యను స్వీకరింపవలెను మనుస్మృతియందలి కొన్ని వచనములనుబట్టి రజస్వలానంతర ము వివాహము చేయవచ్చునని తెలియుచున్నది. ఎట్లన "పుత్రిక ఋతుమతియై మరణించువఱకు బ్రహ్మచారిణియై తండ్రి యింటనే యున్నను సరియేకాని ఆమెను గుణహీనున కీయరాదు" అనియు "తండ్రి సకాలమునకు వివాహము చేయజాలనియెడల కుమార్తె ఋతుమతియై పిదప మూడు సంవత్సరములు వేచియుండవలెను పిమ్మట నామెస్వయముగనే ఒక వరుని వరిగ్రహింపవలెను" అనియు,తండ్రి సకాలమునకు వివాహము చేయజాలనపుడు తాను స్వయముగ బతిని వరించు నేని అందువలన నామెకు పాపములేదు. ఆవరునకును పాపము సంక్రమింపదు అనియు నర్థముగల మనువచనములనుబట్టి రజస్వలానన్తర వివాహమువలన దోషము లేనటుల దోప

పచనేభ్యః రజస్వలాయా వివాహో న దుష్ట ఇతి వాచ్యమ్. త్రింశద్వర్షః షోడశాబ్దాం భార్యాం విన్దేత నగ్నికామ్। దశవర్షోఽష్టవర్షాం వా ధర్మే సీదతి సత్వరః అతోఽప్రవృత్తేఽపి కన్యాం దద్యాత్పితా సకృదితి భారతాత్.

49. తస్మాదుద్వాహయేత్కన్యాం యావన్నర్తుమతీ భవేదితి యమవచనాత్. పితుర్గృహే తు యా కన్యా రజః పశ్యత్యసంస్కృతా। సా కన్యా వృషలీ జ్ఞేయా తద్భర్తా వృషలీపతిః॥ ఇతి దేవల వచనాత్. (వృషలశ్శూద్రః) యా కన్యా పితృవేశ్మస్థా యదిపుష్పవతీ భవేత్. అసంస్కృతా పరిత్యాజ్యా న తాంపశ్యే త్కదాచన॥

వచ్చును కాని అదియుక్తముకాదు. ఏలయన. ముప్పదేండ్లవాడు 16 సం॥ లుగల కన్యను చేపట్టినను, పదేండ్లవాడు 8సం॥ లకన్యను పరిగ్రహించినను ధర్మమునుండి భ్రష్టుడగుననియు నందువలన ఋతుమతిగాకమునుపు యుక్తకాలమున కన్యాదానము చేయవలెననియు భారతమువచించుచున్నది.

49 యమ స్మృతియు పైవిషయమునే బలపరచుచు "రజస్వల గాకపూర్వమే వివాహము చేయవలెనని తెల్పుచున్నది." ఏకన్య వివాహముగాకముందే తండ్రియింట ఋతుమతి యగునో అమె వృషలి యగును. ఆమె భర్తయు శూద్రుడగును." అని దేవలస్మృతి చెప్పుచున్నది. ఈ విషయమున మార్కండేయ స్మృతి యిట్లు వక్కాణించుచున్నది. "ఏకన్నియ పెండ్లిగాక మునుపు తండ్రియింట రజస్వల యగునో

వివాహే చ న యోగ్యాస్యాల్లోక ద్వయ విగర్హితా। ఏతాం పరిణయన్విప్రో న యోగ్యో హవ్యకవ్యయోః॥ న తస్యాం జనయేత్పుత్రం కానీన ఇతి కథ్యతే మాతా పితాచ పుత్రశ్చ త్రియస్తే వృషలాః స్మృతాః॥ యదా పుష్పవతీ కన్యా తదైవ త్యక్తుమర్హతి। న తత్ర దోష స్తస్యాస్తి గేహస్థా చేత్స దోషభాక్॥ ఇతి మార్కండేయ వచనేభ్యః.

50. "ప్రదానం ప్రాగృతోః" "అప్రయచ్ఛన్ దోషీ" ఇతి గౌతమ సూత్రాభ్యాం, యదా రహః పుష్పవతీ ద్విజస్త్రా

ఆమెను బహిష్కరింప వలెను. ఆమెను చూచుటగూడ వసకి రాదు. ఆమె వివాహము బడయుట కయోగ్యురాలై యిహ పరముల జెడిపోవును. ఆమెను పరిగ్రహించిన బ్రాహ్మణుడు దేవకార్యములకు బిత్రుకార్యములకు బనికిరాడు. ఆమె యందు పుత్రుని కలిగింపరాదు ఒకవేళ పుత్రుడుకల్గునేని అతడు "కానీను" డని వ్యవహరింపబడును. (కన్యయందు పుట్టినట్లే యెంచబడును) ఆపుత్రుడు అతని తలిదండ్రులును శూద్రత్వము వహింతురు. కావున పుత్రిక ఋతుమతి యైనవెంటనే ఆమెను విడచివేయవలెను. అందువలన తండ్రికి దోషములేదు ఇంట నుంచుకొనిన యెడల దోషియగును.

50. "ఋతుమతి గాకపూర్వమే కన్యాదానము చేయవలెను." "అటుల చేయనిచో దోషియగును" అని తెల్పు గౌతమ సూత్రములవలనను "ఒకవేళ కన్య రహస్యముగా పుష్పవతియై

ముద్వహేద్యది। కాలాన్తరే యదా జ్ఞాతా తదా తాం స పరి త్యజేత్॥ యదీచ్ఛేదాత్మనశ్శుద్ధిం తదా చాన్ద్రాయణం చరేత్। కామాతు రస్తదా వర్తేత్స చణ్డాల సమో భవేత్॥ పుత్రోత్పత్తిర్యది భవేత్తదా పతిత ఏవసః॥ ఇతి గౌతమ వచనేభ్యః రజస్స్వలోద్వాహస్య దుష్టత్వాత్. మను వచనాని తు ద్విజేతరపరాణి. అత ఏవ శిష్టైః ద్విజైః రజ స్స్వలోపయమో నాచర్యతే. శిష్టాచారో హి పరం ప్రమా ణమ్

51. న చాతి బాలాయా వివాహో న యుక్త ఇతి

దాని నెఱుగక ద్విజుడు వివాహమాడుననుకొందము అప్పుడేమి చేయవలెననగా— ఈవిషయము నెప్పుడుగుర్తించునో అప్పుడే ఆమెనువిడచి వేయవలెను. పిమ్మట తాను పవిత్రుడు కాదలచిన యెడల చాంద్రాయణవ్రతము నాచరింపవలెను తెలిసియు కామాతురుడై ప్రవర్తించునేని అతడు చండాలునితో సమాను డగును. పుత్రోత్పత్తియుకలుగునేని అతడుపతితుడే యగును" అనెడి గౌతమ వచనములను బట్టియు రజస్స్వలా వివాహము దుష్టమైనట్లు తెలియుచున్నది. పూర్వము దాహరింపబడిన మను స్మృతివాక్యములు శూద్రులకువర్తించును. కావున నేశిష్టాచార ము సర్వోత్తమమైన ప్రమాణముకదా!

51 మిక్కిలి పసితనమున వివాహ మొనర్చుటయు పనికిరాదని యందురేమో, అట్లనరాదు. "ప్రాగ్వాససః ప్రతిపత్తే రేకే" అనెడి గౌతమ సూత్రమువలనను,

వాచ్యమ్. ప్రాగ్వాససః ప్రతిపత్తే రేకే ఇతి గౌతమ సూత్రేణ సప్తసంవత్సరాదూర్ధ్వం వివాహస్సార్వవర్ణికః। కన్యాయాం శ్చస్యతే రాజన్ అన్యథా ధర్మగర్హితా ఇతి భారతేన, అతి బాలా ప్రాణసంశయ ఇతి వచనాన్తరేణ చ తస్య యుక్తత్వాత్. మమ తు నాతిబాలాయా వివాహో న్యాయ్యః. నాపి రజస్వలాయాః, కిన్తు లోకజ్ఞానా త్పశ్చాద్రజో దర్శనాత్ప్రాక్చ కన్యాయా వివాహో న్యాయ్య ఇతి ప్రతిభాతి.

52. స చ వివాహ ఏకవారమేవ కార్యః, భారతే సకృత్పద దర్శనాత్, గృహస్థస్సదృశీం భార్యాం విన్దేతానన్య పూర్వాం యవీయసీమితి గౌతమ సూత్రాత్. "అన్యస్మై వా

ఏడు సంవత్సరముల వయస్సువచ్చినపిమ్మట చాతుర్వర్ణ్యముల వారును దమకన్నియలకు వివాహము చేయవలెను. అటుల చేయనిచో ధర్మదూషులగుదురు. ఇవ్విధముగ నాయాస్మృతికారులు వచించిరి. నాయభిప్రాయ మేమనిన కన్యలకు అతిబాల్యమునగాని రజస్వలయైన పిమ్మటగాని వివాహము పనికిరాదు. బాల్యముగడచి లోకజ్ఞానము కలిగినపిమ్మట వివాహ మొనర్చుట న్యాయమని తోచుచున్నది.

52. అట్టి వివాహము స్త్రీకి జీవితమున ఒక్క పర్యాయమే చేయవలెను. ఇందుకు ప్రమాణములు: భారతమున "సకృత్" (ఒక్కపర్యాయమే) అనియుండుటయు, గౌతమ సూత్రమున— "ఇంతకు పూర్వమితరునిచే పెండ్లి చేసికొనబడని దానిని, తనకంటె వయసున చిన్నదానిని" పరిగ్రహింపవలెనని

చాప్యసత్త్వామితి" మితాక్షరాయాః. సకృదంశో నిపతతి. సకృత్కన్యా ప్రదీయతే। సకృదాహ దదానీతి త్రీణ్యేతాని సతాం సకృత్కృతి మను వచనాచ్చ తస్మాద్విధవాయాస్సధవాయా వా పునర్వివాహో నైవ యుక్తః.

53 ఏవం లిఙ్గధారణం తప్త చక్రాఙ్కనఞ్చ ద్విజేతర విషయత్వేన ద్విజస్య తదయుక్తమేవ. ప్రపఞ్చితోఽయమర్థో మయైవ శూద్రధర్మ దర్పణే ఇతీహోపరమ్యతే. ఏవం హింసాది యుగాన్తరీయ దోషాభావాచ్ఛిష్ట ఏవాయం

యుండుటవలనను. మితాక్షరియందు "ఒకనికిచ్చెదనని వాగ్దానముగూడ చేయబడని కన్నియను చేపట్టవలె" ననియుండుట చేతను, మనుస్మృతియందు —"భాగములు పంచుకొనుటగాని, కన్యను దానముచేయుటగాని, వాగ్దానమొనర్చుటగాని సత్పురుషులొక్కపర్యాయమే చేయవలె" ననియుండుట చేతను వితంతువునకుగాని సుమంగలికిగాని పునర్వివాహము పనికిరాదని తెలుచున్నవి.

53. ఇట్లే మెడలో లింగము కట్టుకొనుట గాని, శంఖచక్ర చిహ్నములను కాల్చి బుజములపై ముద్రవేసికొనుట గాని శూద్రుల కొఱకేర్పడినవి గాన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు వీనినాచరింపరాదు ఈ విషయమును నాచేరచింపబడిన "శూద్రధర్మదర్పణము" అనుగ్రంథమున విపులముగ జర్చించితినిగాన నిపుడు వదలివేయుచున్నాను. పైదెల్పినరీతి హింసాదిదోషములు పెక్కు పూర్వయుగములందు ధర్మముగ

కలియుగః.

54. నను కాలియుగానాం శిష్టానాం హింసాది దోషాభావేప్యశిష్టానాం తద్వత్త్వాద్దుష్ట ఏవాయం కలి రితి చేన్నైవమ్. నహ్యశిష్టైరపి గవాశ్వ నరాది హింసా క్రియతే. కిన్తు శూద్రాది భిర్విక్రీతానాం మాంసభక్షణం క్రియతే. తచ్చ పరోక్షమేవ. ఏవ మశిష్టైర్ద్విజైర్మద్య మపి పరోక్షమేవ పీయతే. పరోక్షమేవాగమ్యాగమనం చ.

55. నను దుష్టకార్యాణాం పారోక్ష్యమాత్రేణ నహి

బరిగణింపబడినవి. ఈయుగమున నిషేధింపబడియుండుటంజేసి కలియుగమెంతయు ప్రశంసార్హమైనది,

54. ప్ర:— కలియుగమున శిష్టులు హింసాది దోషముల బాటింతురుగాక! శిష్టులుకాని ద్విజులు హింసాదుల జేయుచునే యున్నారు. గాన నీయుగము దుష్టమని యేల చెప్పరాదు?

ఉ:— శిష్టులుకాని ద్విజులైనను గోవులు - అశ్వములు (గుఱ్ఱములు) మానవులు మున్నగువాని జంపుటలేదు. సామాన్య పశువులను శూద్రులు హింసించి విక్రయించు మాంసమును వీరు తినుచుందురు. అదియు రహస్యముగ జేతురు. ఇదియేకాదు. ఆచార వర్జితులు రహస్యముగ మద్యముగూడ సేవింతురు. వ్యభిచారముగూడ గావింతురు.

55. ప్ర:— రహస్యముగ జేసిన మాత్రమున దోషము నశించునా? కావున గ్రంథారంభమున జెప్పినటుల మద్య

[illegible] ద్ద్రవంతీతి మద్యాపస్సైతే ద్విజా యే మాంస భక్షణ సుద్య పానాదికారిణః ప్రసక్తాః ప్రసక్తా ఇతి చేత్ సత్యం సర్వదోష నిధేరపి కలేః అస్త్యేకో మహాన్ గుణో యేన సర్వే దోషా తచ్ఛాద్యన్తే. తథాహి భాగవతమ్—

శ్లో॥ సర్వదోష నిధేరస్తి కలేరేకో మహాన్ గుణః
స్మరణాత్పుణ్య మాప్నోతి పాపం న కరణం వినా॥

ఇతి యుగాన్తరేషు స్మరణాత్పాపమాప్నోతి పుణ్యన్తు కరణాదేవ. కలియుగే తు స్మరణాత్పుణ్య మాప్నోతి పాపస్తు కరణాదేవ.

పానమాంసభక్షణాది పాప కృత్యములఁ జేయు ద్విజులు కలియుగమున నుండఁగా దీని గొప్పతన మేమున్నది?

ఉ:— ఎన్నిదోషములున్నను నుండుఁగాక! ఈదోషము లన్నిటిని మాపివేయఁగల యొక గొప్ప గుణము కలియుగ మున గలదు. దానిని గూర్చి భాగవతమిట్లు చెప్పుచున్నది. "సమస్త పాపములకు నిలయమైన యీకలియుగమున నొక మహత్తరమగు గుణము కలదు. అదియెద్దియన— ఈ యుగ మున పుణ్యకార్యముల జేయవలెనని తలంచిన మాత్రమున తత్సంబంధమగు పుణ్యము సంక్రమించును. పాపము మాత్ర ము, చేసినగాని సంక్రమింపదు." ఇతర యుగములందట్టుల కాదు. పాపకృత్యములను స్మరించిన మాత్రమున పాపము తగులును. పుణ్యము మాత్రము, చేసినగాని తత్ఫలితమురాదు. కలియుగమున "పుణ్యమును తలచినచో పుణ్య మబ్బును. పాపమును, చేసినగాని అది యంటదు."

56. అతఏవ "అహం కాశీం గమిష్యామి తత్రైవ నివ సామ్యహమ్। ఇతి బ్రువాణస్సతతం కాశీవాస ఫలం లభేదిత్యు చ్యతే వృద్ధైః. ఏవం కలౌ స్మరణాదేవ పుణ్యాగమే యే పునర్వాపీ కూప తటాకా రామ దేవాలయాది పుణ్య కార్యా ణి కుర్వన్తి, అన్న వస్త్ర రజత హిరణ్య గో భూమ్యాది దానాని చ కుర్వన్తి తేషాম్పుణ్యం దుర్వాచమేవ. యేతు మన సాపి ప్రాణి వధ చిన్తనాదికం న కుర్వన్తి తేషాం సద్గతిర్దుర్వా చా హి.

57. నను తథాపి యే కలౌ పుణ్య కర్మాణి న స్మరన్తి

---

56. కావుననే "నేను కాశీ వెళ్ళెదను, అచటనే నివ సించెదను. అని యెల్ల వేళల నెవఁడు దలచుచుండునో వాఁడు కాశీ వెళ్ళకున్నను కాశీ నివాస ఫలమనుభవించును" అని పెద్దలు చెప్పుదురు. ఈ విధముగ కలికాలమున స్మరణమాత్ర మున పుణ్యము వచ్చుచుండ బావులు, చెరువులు, తోటలు, దేవాలయములు మున్నగు పుణ్యకర్మల జేసినవారికి, అన్న ము, వస్త్రము, వెండి, బంగారము, గోవులు, భూములు మున్నగువాని దానము జేయువారికిని కలుగు పుణ్యమును గూర్చి చెప్పజాలము. మఱియు నెవ్వరు ప్రాణిహింసనుగూర్చి మనసుఁగూడ దలంపరో వారికిగల్గు ఉత్తమలోకము వర్ణనా తీతము.

57. అట్లయినను ఎవరు కలికాలమున పుణ్యకర్మల స్మరింపనైనస్మరింపక దుష్టకార్యములనే జేయుచుందురో వారి

ద్యుష్టకాన్యాసి తు కుర్వన్తి తేషాం కాగతి రితి చేదుచ్యతే.

శ్లో॥ సర్వ దోష నిధేరస్తి కలేరేకో మహాన్గుణః।
నామ సంకీర్తనాద్విష్ణోః ప్రయాన్తి పరమాంగతిమ్॥

ఇతి భాగవతా ద్యుగాన్తరేషు తపోధ్యానాదిభిః పర గతి ప్రాప్తిః. కలియుగేతు శ్రీవిష్ణునామ స్మరణాదేవ సేతి - మహాగుణోయం కలిః.

58. న చ శ్రీ విష్ణునామ స్మరణ మాత్రాత్కథం సేతి వాచ్యమ్- "సకృదుచ్చారితం యేన హరి రిత్యక్షరద్వయమ్। బద్ధః పరికరస్తేన మోక్షాయ గమనం ప్రతి"- ఇతి

గతి యేమగునని విచారింప వారికిగూడ తరణోపాయము భాగవతమున గానవచ్చుచున్నది. ఎట్లన- సర్వదోషములకు నిధియైన కలికాలమున కొక గొప్ప సుగుణముకలదు. ఎద్దియన శ్రీ విష్ణునామసంకీర్తనము వలన సర్వపాపనిర్ముక్తుడై పరమ పదము ప్రాప్తించుట పూర్వయుగములందు తపోధ్యానాదులచే ప్రాప్తింపగల పరమపదవి కలియుగమున భగవన్నామ సంకీర్తనముచేతనే లభించుచున్నది గాన నిది కలియొక్క గొప్ప గుణము.

58. విష్ణునామోచ్చారణ మాత్రమున పరమపదము ప్రాప్తించుటెట్లని యందురా! భగవన్నామ మహిమ నుగ్గడించు పెక్కు ప్రమాణముల జూపింతును. వినుము:-

" హరియను రెండక్షరముల నెవడొక్క పర్యాయ ముచ్చరించునో అతడు మోక్షమధిగమించుటకు నడుము

వచనాత్. నను పాపస్య కృతస్య భోగం వినా క్షయాభావా త్కథం నామ స్మరణా త్పరగతి రితిచే దుచ్యతే

"హరిర్హరతి పాపాని దుష్ట చిత్తైరపి స్మృతః।
అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవ హి పావకః.

59. శ్లో॥ నారాయణో నామ నరో నరాణాం ప్రసిద్ధ చోరః కథితః పృథివ్యామ్ । అనేకజన్మార్జిత పాపసఞ్చయం హరత్యశేషం స్మృతమాత్ర ఏవ.

శ్లో॥ రాశబ్దోచ్చారణాదేవ ముఖాన్నిర్యాన్తి పాతకాః
పునః ప్రవేశభీత్యాత్ర మకారస్తు కవాటవత్.

కట్టిన వాడగును".

ప్ర:- చేసినపాప మనుభవించినగాని క్షీణింపదని శాస్త్రము తెల్పుచుండ నామస్మరణముచే ముక్తి యెట్లుల లభించును?

ఉ:- "ఆపాపములన్నియు నామస్మరణము వల్లనే నశించును. అందలిమహిమ తెలియక జేసినను ఈఫలము లభించును. ఎట్లన - అగ్నిని తాకవలెనని యిష్టములేక స్పృశించినను అది కాల్చుచున్నది కదా!"

59. మఱియొక ప్రమాణము చూడుము. "నారాయణుడను నొకగొప్పచోరుడు భూలోకమున ప్రసిద్ధుడైయున్నాడు. అతనిని స్మరించిన మాత్రమున నే మానవులయొక్క అనేక జన్మ సంబంధములగు పాపములను వారికి తెలియకనే దొంగిలించును."

ఇత్యాది వచనేభ్యః— నామస్మరణాదేవ సర్వదోష పరిహారాత్. శ్రుతిరపి మన్త్రం బ్రూతే— "హరే రామ హరే రామ రామ రామ హరే హరే। హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే, ఇతి షోడశనామాని కలికల్మష నాశనమ్ సర్వాస్తీతి శేషః ఇతి.

60 న చ విష్ణునామస్మరణాత్కోఽపి పరగతిం న ప్రాప్త ఇతి వాచ్యమ్. "వనే చ రామో వసు చాహరామో నదీస్తరామో న భయం స్మరామః। ఇతీరయన్తో విపినే కిరాతా ముక్తింగతా రామపదానుషఙ్గాత్" ఇతి "ఆకృశ్య

రామశబ్దమహిమను చూడుడు:- "రా" యను నక్షరము నుచ్చరించిన మాత్రమున లోపలనున్న పాపములు నోటినుండి వెడలిపోవును. ఆపాపములు తిరిగివచ్చునను భయముతో తలుపులుమూసినట్లు "మ" కారము కవాటమై కాపాడును. "ఇట్టి ప్రమాణములనుబట్టి నామస్మరణము వలన సర్వదోషములు నశించునని తెలియుచున్నది. "హరే రామ హరే రామ రామ రామ హరే హరే" అను శ్రుతి కూడా ఈపదునారు నామములు కలికల్మషములనన్నిటిని నశింపజేయునని తెల్పుచున్నది.

60 విష్ణునామమును స్మరించి యెవరు ముక్తినిబడసిరి? అందురా! వినుము! కొందఱు బోయలరణ్యమున జేరి "వనమందియు సంచరింతము, ధనముహరింతము, నదులదాటుదుము, భయముతలపెట్టవలదు" అనియర్థముగల్గిన "వనే చ రామః, వ

పుత్రమఘవాన్ యదజామిళోఽపి నారాయణేతి మ్రియమాణ ఉపైతి ముక్తి" మితి చ కిరాతాజామిళా దీనాం ముక్తత్వ దర్శనాత్. ఏవం శివాది నామ స్మరణేఽపి ద్రష్టవ్యమ్.

61. భగవతః పరమేశ్వరస్య నామాని హి రామకృష్ణ గోవిన్ద శివ కేశవ **మాధవ** నారాయణ శఙ్కర విశ్వేశ్వర జనార్దనాదీని. నను అర్థం జానద్భిః కృతం విష్ణునామ స్మరణం ముక్తిప్రదం పాప హారఞ్చ భవతు నామ! కథమ్పున ర్మూఢైః కృతమితి చేన్నైవం వాదీః. అజానతాపి బాలేన స్పృష్టో దహత్యేవ తం పావక ఇతిన్యాయాత్. అతఏవ హి

సు చాహా రామః" మొదలగు మాటల ననుచుండగా ఆపదములలో నిమిడియున్న రామశబ్దముయొక్క ఉచ్చారణము వలన ఆదుర్మార్గులగు బోయవారు ముక్తి బడసిరని పై శ్లోకము వివరించుచున్నది.

"అజామిళుడను మహాపాపియు అవసానకాలమున నారాయణుడను తన కుమారుని బిలచి ముక్తిగాంచెను" అనియున్నది. ఇట్లే శివాదుల నామస్మరణమున కృతార్థులగుదురు.

61. రామ కృష్ణ గోవింద శివ కేశవ మాధవ నారాయణ శఙ్కర విశ్వేశ్వర జనార్దన మొదలగునవన్నియు నీశ్వరుని నామములు. వీనిలో నెద్దియైన గ్రహింపవచ్చును.

ప్ర:- అర్థమెఱిగి చేయబడిన భగవన్నామ జపము ముక్తిహేతువు కావచ్చును. అర్థమెఱుగని వారుచేసిన దానికి ఫలమెట్లు లభించును?

వ్యాజేన [illegible] నారాయణం స్మృత్వా జగామ పరమం [illegible] పదమజా మిళః [illegible] విధూతపాపస్సన్.

62. నను అన్తే నారాయణ నామ [illegible] స్మరణాదేవ ముక్తిః, నతు జీవద్దశాయామితిచేన్నైవమ్. యది జీవద్దశాయాం కీర్తితం హరినామ పాప విమోచనాదికం కర్తుం న శక్తం తర్హి తత్కథ మన్తేపి కర్తుం శక్నుయాత్? పరన్తు జీవద్దశాయాం హరినామ స్మరణోత్తరకాలమపి పాపం క్రియతే తేన సంబధ్యతే. అన్తే తు న తథేతి నిష్పాప ఏవ స ముచ్యతేఽవశ్యమ్. యద్యపి జ్ఞానం వినా న ముక్తిః, తథాపి

ఉ:- ఏమియు తెలియని బాలుడు తాకినను అగ్ని కాల్చునే యున్నటుల దీనిని గుర్తింపవలెను. కావుననే పరమ పాపియగు నజామిళుడెద్దియో యొక నెపమున నుచ్చరించిన నారాయణ శబ్దమాత్రనికి పరమపద మొసంగెనని చెప్పబడెను.

62. ప్ర :- అవసానకాలమున జేసిన నారాయణస్మరణ మువలన గదా ముక్తి; జీవించియుండగ జేసిన దానికి ఫలితము లేదుకదా!

ఉ:- జీవించియుండగా జేయబడిన హరినామము పాప విమోచనము చేయ జాలనిచో నంత కాలమున మాత్రము దాని కాసామర్థ్యమెట్లు వచ్చును? కాని భేద మెద్దియన జీవిత దశయందు హరినామ స్మరణ మొనర్చినను పిమ్మట మరల పాపకార్యము చేయుచుండును. అందుచే బంధింప బడును. అన్తకాలమున నటులకానందున తప్పక ముక్తి కలుగును.

హరినామ స్మరణా ద్జ్ఞాన ప్రాప్తి ద్వారా ముక్తిర్భవత్యే వేతి బోధ్యమ్.

63. నను యద్యేవం హరినామోచ్చారణ మాత్రాదేవ సర్వపాపక్షయః తర్హి కిమితి ప్రాయశ్చిత్తకాణ్డారంభో మునీనాం మన్వాదీనా మితిచే దుచ్యతే. మయా కృతస్యాస్య మహతః పాపస్య కథమల్పీయసా హరినామ స్మరణ మాత్రేణ నాశ ఇతి తత్రావిశ్వాసవతాం స్వపాపక్షయే విశ్వాస జననార్థం కృతః ప్రాయశ్చిత్తకాణ్డారంభః. తేష్వపి ప్రాయశ్చిత్తేషు కర్మసు హరినామ గ్రథితమేవ ముక్తికేష్వివ నాయక మణిః. తన్నామోచ్చారణ ప్రభావా దేవ ప్రాయశ్చిత్తకర్మ

జ్ఞానము కలుగనియెడల ముక్తి లేదందురే హరి నామముచే నెట్లు లభించు నందురా, హరినామము వలన జ్ఞానముదయించి పిమ్మటనే ముక్తి కల్గునని తెలియవలెను.

63. ప్ర:— హరినామ స్మరణమువలసనే సమస్త పాపములు నశించునెడల మన్వాది మహర్షులు ప్రాయశ్చిత్తకాండ నేల రచించిరి?

ఉ:— నేనొనర్చిన యీ స్వల్పమగు నామోచ్చారణ మాత్రమున సమస్త పాపములు నశించునా యని సందియము గల్గి విశ్వాసము లేనివారికి తమ పాపములు నశించినవని విశ్వాసము కలిగించుటకు ప్రాయశ్చిత్తకాండ ప్రారంభమైనది. ఆ ప్రాయశ్చిత్తములందు గూడ ముత్యాల హారమున

నాం పాపక్షయకరత్వం న తు స్వతః. కిమ్బహునా! రామకృష్ణాది నామవత్సర్వాణ్యపి వేదాక్షరాణి హరినామాన్యేవ, "వేదాక్షరాణి యావన్తి పఠితాని ద్విజోత్తమైః। తావన్తి హరినామాని కీర్తితాని న సంశయః" ఇతి వచనాత్.

64. కిఞ్చ రామకృష్ణాది నామవత్సర్వే వేదా హరిమేవ ప్రతిపాదయన్తి. "సర్వే వేదా యత్పద మామనన్తి" ఇతి శ్రుతేః. "వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః" ఇతి గీతాయాశ్చ. యద్యప్యేవం తథాపి వేద పాఠే న సర్వేషా మధికారః. స్వర విపర్యయే చ దోషః. రామకృష్ణాది నామోచ్చారణే తు

కొలికిపూసవలె హరినామము చేర్చబడియే యున్నది. దాని ప్రభావమువల్లనే ప్రాయశ్చిత్త కర్మలకు పాపము విధ్వంసన మొనర్చు శక్తి కలిగినది. వేయేల! వేదాక్షరము లన్నియు రామకృష్ణాది శబ్దములవలె హరినామములే ఐయున్నవి. "ద్విజోత్తములు వేదాక్షరముల నెన్నిటి నుచ్చరింతురో అన్ని హరినామముల నుచ్చరించినట్లగును. సంశయము లేదు" అని యొక ప్రమాణము తెల్పుచున్నది.

64. మఱియు రామకృష్ణాది నామములవలె వేదములన్నియు పరమేశ్వరునే బోధించుచున్నవి. "వేదములన్నియు నే స్థానమును వర్ణించుచున్నవో" అను నర్థముగల శ్రుతి వల్లనూ వేదములన్నిటిచే నేనే తెలియదగిన వాడనని తెల్పు గీతావచనము వలననూ పై యర్థము తెలియుచున్నది. అటులైన హరినామమువలె వేదముల నెల్లను నుచ్చరింప వచ్చు

సర్వేషామధికారః. నాపి స్వరవిపర్యయ దోషః. కిఞ్చ రామకృష్ణాదినామాని యథా ఝడితీశ్వరం బోధయన్తి న తథా "అగ్నిమీళే పురోహిత" మిత్యాదీని వైదికపదానీతి వేదాధ్యయనా ద్ధరినామ కీర్తనమే వోత్కృష్టః.

65. నను యే హరినామ కీర్తయన్తి తేపి దుష్టకార్యాణి కుర్వన్త్యే వేతి చేత్కుర్వన్తు నామ! హరినామ కీర్తనాత్ప్రాక్కాలికం సర్వం పాపం హరినామమహిమ్నా నశ్య

నాయనిస నటుల జేయరాదు. వేదపఠనమున నందఱకు యోగ్యతలేదు. స్వరములు తారుమారయినచో దోషము వాటిల్లును. రామకృష్ణాది నామముల బల్కుటలో నందఱకు యోగ్యతకలదు. అందు స్వరములనుగూర్చిన దోషములేదు. మఱియు రామకృష్ణాది నామములు పరమేశ్వరుని నెంత శీఘ్రముగా తెలియజేయునో "అగ్నిమీళే పురోహితమ్" మున్నగు వేదశబ్దములు అంతశీఘ్రముగా భగవంతుని బోధింపజాలవు. కావున వేదాధ్యయనమునకన్న హరినామ కీర్తనమే శ్రేష్ఠమైనది.

65 ప్ర:— హరినామము నుచ్చరించు వారుకూడా దుష్కార్యముల జేయుచునే యున్నారుకదా ఇకలాభ మేమి?

ఉ:— వారు దుష్కార్యముల చేయుదురుగాక! పూర్వమొనర్చిన పాపమంతయు నామప్రభావమున నశించి యేతీరును.

ప్ర:— ఏపాపమొనర్చి మానవుడు పశ్చాత్తప్తుడై,

తీతి నియమాత్. నను యం పాపం కృత్వా పశ్చాత్తప్తః, తస్య హరినామ స్మరణాత్పాపనివృత్తిర్భవతు నామ! యస్తు పశ్చాత్తాపే యథాపూర్వం పాపకారీ కథన్తస్య హరినామ స్మరణాత్పాపక్షయ ఇతిచేదుచ్యతే. పౌనఃపున్యేన స్పృశ్యమానం పఙ్కం పౌనఃపున్యేన జలక్షాళ నాన్నశ్యత్యేవేతి.

66. వస్తుతస్తు నిరన్తరం కీర్త్యమానం హి హరినామ కర్తుర్మనః పాప సఙ్కల్పాన్నివర్తయ త్యేవేతి కృత్వా తస్య యథా పూర్వం పాపాచరణం న సంభవత్యేవ. యది ప్రకృతి వశాదవర్జనీయం పాపం హరినామ కీర్తన కారీ కరోతి, తర్హి తత్పాపతూలం హరినామాగ్నినా దహ్యతఏవ. సచ మన్యతే

హరినామ ముచ్చరించునో అతనిపాపములు నశించుగాక అట్లుగాక పశ్చాత్తాపము జెందక యెప్పటివలె పాపకార్యము జేయుచుండుచో వానిపాపము లెట్లుదొలగును?

ఉ: కాళ్ళుకడిగికొని మరలమరల బురదత్రొక్కువాడు మరలమరల నీటితో కడుగుకొనినట్లు, మరలమరల గావించెడి హరినామముచే పాపము నశించుచునే యుండును.

66. వాస్తవమును బరిశీలింప సర్వకాల సర్వావస్థలయందు హరినామము నుచ్చరించువాని మనస్సు పాపకార్యమునకు గడంగదు. కాన నతండు పూర్వమువలె దుష్కార్యముల జేయనే చేయడు. ఒకవేళ స్వభావమునకు లొంగి ఒక పాపము జేసినను అద్ది హరినామమనెడు అగ్నియందు దూదిపింజవలె భస్మమగును. ఆభక్తుడిట్లు తలచును "ఎవరో నిర్బం

మయా కేనాపి బలాత్కారిత మిదం పాపం న మమ బాధకం భగవద్భక్తస్యేతి. తస్మాచ్ఛుచిరశుచిర్వా సపాపో నిష్పాపో వా పుణ్యవానపుణ్యోవా సర్వోపి జనో హరినామసంకీర్తయేత్. తదేవ కీర్తనం జప ఇత్యుచ్యతే.

67. స చ జపస్త్రివిధః బాహ్యం ఉపాంశుః మానసిక శ్చేతి. వాచా స్ఫుటం శబ్దోచ్చారణం బాహ్యః ఓష్ఠచలనానుమేయ ఉపాంశుః. మనసైవ కృతో మానసికః తత్ర పూర్వస్మాత్పూర్వస్మాదుత్తర ఉత్తర ఉత్తరః. అయమేవ జపయజ్ఞ ఇత్యుచ్యతే. సర్వయజ్ఞోత్తమశ్చాయం. యజ్ఞానాం జపయజ్ఞోస్మీతి గీతావచనాత్. తత్ర హరినామ భూతప్రణవ

ధము చేసినట్లు నేనీపాప మొనర్చితిని, భగవద్భక్తుడైన నన్ను ఇది బాధింపజాలదు." అని తలచును. కావున శుచిగానున్నను, అశుచిగానున్నను, పాపియైనను, నిష్పాపుడైనను, పుణ్యవంతుడైనను, పుణ్యరహితుడైనను ప్రతిమానవుడు హరినామము నుచ్చరింపవలెను. దానికే జపమని పేరు.

67. ఆ జపము మూడు విధములు. 1. బాహ్యజపము. 2. ఉపాంశు జపము, 3. మానసికజపము. వాక్కుతో స్ఫుటముగా శబ్దముల నుచ్చరించుట బాహ్యజపము. పెదవులు మాత్రము కదలుచు వినబడకుండునది ఉపాంశు జపము. మనసునందే జేయునది మానసిక జపము. అందు మొదటి వానికన్న తరువాతివి శ్రేష్ఠమైనవి. దీనినే జపయజ్ఞమందురు. "యజ్ఞములందు జపయజ్ఞమును నేనే" యని భగవానుడు

జపస్సన్న్యాసివిషయః. రామకృష్ణాది నామజపస్తు గృహస్థాది విషయః. ఏవం జపం కుర్వతః పురుషస్య భగవతి భక్తిర్భవతి.

68. భక్తిర్నామ పూజ్యేష్వనురాగః యతో ప్రవర్త్యన్తరజ్ఞం. తస్యాం భగవతి భక్త్యాం కిం సులభ్యం పురుషస్య? భక్త్యా హి గోప్యాదయస్స్త్రియోపి ముక్తా బభూవుర్భగవన్తం శ్రీకృష్ణం నిషేవ్య. యస్య యత్ర భక్తిస్స తం భజతే హి. యథా మాతరి భక్తిమాన్మాతరం సేవతే, పితరి పితరం గురౌ గురుఞ్చ. తచ్చ భక్తిపూర్వకమీశ్వరభజనం భక్తిశబ్దేన వ్యవహ్రియతే శాస్త్రేషు.

గీత యందు ప్రకటించుటం జేసి ఇది శ్రేష్ఠమైన యజ్ఞము. ఓంకార రూపమైన హరినామము సన్న్యాసులును రామకృష్ణాదినామముల గృహస్థులును చేయదగినవి. ఇట్లు జపమాచరించు పురుషునకు భక్తి యేర్పడును.

68. పూజనీయుల విషయమున మనస్సు ద్రవీభావము జెందు ప్రేమకు భక్తియని పేరు. భగవంతునియందు భక్తిగల మానవునకు దుర్లభమైన విషయము లేదు. గోపికాస్త్రీలు శ్రీకృష్ణుని సేవించి భక్తివలనకదా ముక్తిగాంచిరి. ఎవని యందు దేవనికి భక్తి కలుగునో అతడావస్తువును సేవించును. ఎట్లన తల్లియందు భక్తికలవాడు తల్లిని సేవించును. పితృభక్తుడు తండ్రిని, గురుభక్తుడు గురువును సేవించును. ఇట్లే భక్తిపూర్వకముగా ఈశ్వరుని సేవించుట "భక్తి" యని శాస్త్రములు సర్వచించెను.

69. సా చ భక్తిస్త్రివిధా. కాయిక వాచిక మానసిక భేదాత్. కాయేన దేవాలయసమ్మార్జనాది కరణం కాయిక భక్తిః. వాచా భగవన్నామగుణకీర్తనం వాచిక భక్తిః. మనసా తచ్చిన్తనం మానసిక భక్తిః. భక్తిః పునర్ద్వివిధా బాహ్యా ఆభ్యన్తరా చేతి. తత్ర ప్రతిమాదిష్వీశ్వరభజనం బాహ్యాభక్తిః. హృది రామకృష్ణాదికల్పితాకారభజన మాభ్యన్తరభక్తిః. ఆభ్యన్తరభక్తిః పునర్ద్వివిధా. సాకారా నిరాకారా చేతి. తత్ర సాకారా దర్శితా నిరాకారా పునర్ద్వివిధా సవికల్పికా నిర్వికల్పికా చేతి. తత్ర సవికల్పికా అహంబ్రహ్మాస్మీత్యాదివృత్తి సహితా. నిర్వికల్పికా తు ఆత్మాకారవృత్తి

---

69. కాయికము వాచికము మానసికము అని భక్తి మూడు విధములు. దేవాలయమునందు ఊడ్చుట మున్నగునవి కాయికభక్తి, వాక్కుతో భగవన్నామము కీర్తించుట వాచికభక్తి. మనసుతో భగవంతుని ధ్యానించుట మానసిక భక్తి. మఱియొకదృష్టిలో భక్తి రెండువిధములు. బాహ్యభక్తి ఆంతరభక్తి. ఒక విగ్రహమునందీశ్వరుని పూజించుట బాహ్యాభక్తి. హృదయమున రామకృష్ణాది దేవతల స్వరూపమును కల్పించుకొని సేవించుట ఆంతరభక్తి ఇదిసాకారమనియు, నిరాకారమనియు రెండు విధములు. అందు పైదెల్పినది సాకారము. నిరాకారము సవికల్పమనియు నిర్వికల్పమనియు రెండు తెఱంగులు. అందు సవికల్పము "అహం బ్రహ్మాస్మి" మున్నగువృత్తితోగూడినది. నిర్వికల్పము ఆత్మ

మతీ. అస్యాఏవ నిదిధ్యాసనమితి వ్యవహారః.

70. ఇయమేవ మయా మోక్షప్రాసాదస్య భక్తిసోపానత్వేన నిరూపితా. తతః ప్రత్యగభిన్న పరమాత్మ సాక్షాత్కారాత్కైవల్యప్రాప్తిః. య ఏవ మనారూఢ భక్తియోగో భక్తిపూర్వకం హరినామకీర్తనకారీ స పునరన్తేపి హరినామ కీర్తయన్ సన్ విష్ణుభక్తైరజామిళ ఇవ వైకుణ్ఠం నీయతే. యద్యప్యేవం కలావివ యుగాన్తరేష్వపి హరినామ మోక్షప్రదం, తథాపి యుగాన్తరేషు తపోధ్యానాది సాపేక్షం కలియుగే తు తన్నిరపేక్షమితి వివేకః.

స్వరూపమే స్ఫూర్తిగాగలది. దీనినే నిదిధ్యాసనమని వ్యవహరింతురు

70. ఈ నిదిధ్యాసనమునే భక్తిసోపానమని మోక్షప్రాసాదములో నేను నిరూపించితిని దీనివలన ప్రత్యగభిన్న పరమాత్మ సాక్షాత్కారముగల్గి మోక్షములభించును. ఇట్టి భక్తియోగము నాచరింపక ఎవడు హరినామమును భక్తిపూర్వకముగ కీర్తించుచుండునో అతడు మరణకాలమున సైతము భగవన్నామమునే కీర్తించుచు విష్ణుభక్తులచే అజామిళునివలె వైకుంఠమునకు గొనిపోబడును. పూర్వయుగములందుగూడ కలియుగమునవలె హరినామము మోక్షప్రదమేయైనను అప్పుడుతపస్సుధ్యానము మొదలగువానితో జేరహరినామము మోక్షమిచ్చుచుండెను. కలియుగమునమాత్రముతపోధ్యానాదులులేకయేహరినామముముక్తినిచ్చునని తెలియువలెను

71. ఏవం జనానాం కలియుగే హరినామకీర్తనాదేవ సర్వపాపక్షయపూర్వక పరపదలాభస్య సమ్భవాదహో కలేర్గుణవత్తా! తస్మాత్ బ్రహ్మఘ్నో గురుతల్పగోపి పురుషః స్త్రీయో సురాపోపివా శ్రీవిష్ణునామ కీర్తనం సతతం కుర్యాత్. అత ఏవ కేనచిద్భక్తేన భణితమితి– "సంధ్యావన్దన భద్రమస్తు భవతే భోస్నాన తుభ్యన్నమో। భో దేవాఃపితరశ్చ తర్పణవిధౌ నాహం క్షమః క్షమ్యతామ్॥ యత్రక్వాపి నిషిద్య యాదవకులోత్తంసస్య కంసద్విషః। స్మారంస్మారమఘం

---

71. ఈ విధముగా హరినామ కీర్తన మాత్రముచేతనే మనుష్యుల సమస్త పాపముల విధ్వంసన మొనర్చి పరమపదము లభింపజేయును గాన కలియుగమెంతయు ప్రశంసార్హమై యున్నది. కావున బ్రహ్మహత్యామహాపాతకి గురుతల్పగుడు స్వర్ణాపహారి మద్యపానము జేసినవాడైనను వీరందఱును హరినామకీర్తనము నిరంతరము చేయవలెను. కావుననే ఒకభక్తుడీవిధముగా చెప్పెను. "ఓసంధ్యావందనమా నీకు శుభమగుగాక, నేను నిన్ను ఆచరింపజాలను. ఓస్నానమా నీకొరకు నమస్కారము. ఓ దేవతలారా, పితృదేవతలారా మీకు తర్పణమొసంగుటకు నే నశక్తుడను. క్షమింపుడు. ఎచ్చటనైనను గూర్చొని కంసవిరోధియగు శ్రీకృష్ణుని నిరంతరము స్మరించుచు నాపాపముల బోలగించుకొందును. ఇదిచాలును. మరియెట్టి సంబంధము నాకు వలదు." భగవానుడుగూడ గీతయందు "సర్వధర్మముల బరిత్యజించి నన్నొ

[illegible] ఇతి [illegible] ఇతి "[illegible]" ఇతి చ. "[illegible]" [illegible]

[illegible] భగవన్నామ [illegible] "గోవిందేతి [illegible] గోవిందేతి [illegible]" ఇతి [illegible] "[illegible]

కృష్ణునే శరణుగాంచుము. నేను నిన్ను సమస్త పాపములనుండి తొలగించి నీకు మోక్షము ప్రసాదించెదను" అని శ్రీకృష్ణు [illegible] అభయ మొసంగెను. మరియు "[illegible] వారు మాత్రము నా మాయను దాటగలరు" "నాయందే మనసుంచుము నన్ను సేవింపుము నన్ను పూజింపుము, నన్ను నమస్కరింపుము" అనియు గీతా శాస్త్రము బోధించుచున్నది.

72. మరియు మనవారిపుడు చేసెడి స్నానపానాది నిత్యకృత్యములందు నయితమెట్టిదో ఒకవిధమున భగవన్నామము ప్రవేశింప జేయబడినది. కావున ఆ పద్ధతి ననుసరించు వారందరు భగవన్నామ సంకీర్తనము చేయుచున్నారు. "గోవింద యనుటయే జపమునియు గోవింద నామోచ్చారణమే

శాత్పతితం తోయం యథా గచ్ఛతి సాగరం । సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతీతి "బ్రహ్మణ్యో దేవకీపుత్రో బ్రహ్మణ్యో మధుసూదనః । బ్రహ్మణ్యః పుణ్డరీకాక్షో బ్రహ్మణ్యో విష్ణురచ్యుతః" ఇతి. కేశవాయస్వాహా నారాయణాయస్వాహా మాధవాయస్వాహా ఇతి, వాసనాద్వాసుదేవస్య వాసితం తే జగత్త్రయమ్ । సర్వభూతనివాసోసి వాసుదేవ నమోస్తు తే" ఇతి.

72. కరోమి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామీతి చ స్నానాదౌ హరినామకీర్తనం

స్నానమనియు" జెప్పిరి. మానవుడు శుచిగానున్నను అశుచిగానున్నను ఎట్టిదశలోనున్నను శ్రీమన్నారాయణుని స్మరించిన యెడల పవిత్రుడగుననియు "ఆకాశము నుండి యెక్కడ పడినను నీరు సముద్రమునకు పరువెత్తినట్లు ఏ దేవతను నమస్కరించినను సర్వాన్తర్యామియగు శ్రీమన్నారాయణునకే చెందు"ననియు "బ్రహ్మణ్యో దేవకీపుత్రో బ్రహ్మణ్యో మధుసూదనః" అనియు 'కేశవాయస్వాహా నారాయణాయస్వాహామాధవాయస్వాహా''' "వాసనాద్వాసుదేవస్య"యనియు స్నానసంధ్యావందనాదులందు భగవన్నామము ప్రవేశించియున్నది

73. "నేను చేయు సకలకృత్యములను శ్రీమన్నారాయణున కర్పించుచున్నాను." అని స్నానాదికర్మల పరిసమాప్తియందు భగవన్నామ ములరారుచున్నది. ఇట్లే అన్నిటియందును గ్రహింపవలెను. ఒకటియేమి? గాయత్రీమంత్రి

హి స్పృశ్యతే. ఏవమన్యత్రాపి ద్రష్టవ్యమ్. కిమ్బహునా!
గాయత్రీమన్త్రజపోపి హరినామకీర్తనమేవ, హరిపరత్వాత్త
న్మన్త్రస్య. తథా హి యః సవితా సూర్యః నః అస్మాకం
ధియః బుద్ధీః ప్రచోదయాత్ దిశతి, తస్య సవితుర్దేవస్య మణ్డ
లాన్తర్గతమితి శేషః. సప్తమ్యర్థేతివా. వరేణ్యం వరణీయం
శ్రేష్ఠం ప్రసిద్ధం భర్గస్తేజః ధీమహి ధ్యాయామః "ధ్యేయస్సదా
సవితృమణ్డలమధ్యవర్తీ నారాయణస్సరసిజాసన సన్నివిష్టః।
కేయూరవాన్మకరకుణ్డలవాన్కిరీటీ । హారీ హిరణ్మయ
వపుర్ధృతశఙ్ఖచక్రః" ఇతివచనాత్.

74. 'యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలం।

జపముగూడ హరినామకీర్తనమేయైయున్నది. ఏలయన నా
మన్త్రము హరినేబోధించుచున్నది. చూడుడు- యః సవి
తా= ఏసూర్యుడు, నః= మాయొక్క, ధియః= బుద్ధు
లను, ప్రచోదయాత్ = ప్రేరేపించునో, తత్ సవితుః= ఆ
సూర్యునియొక్కమండలమునందున్న, వరేణ్యం= వరణీయ
ముగు శ్రేష్ఠమైన, భర్గః= తేజస్సును. ధీమహి= ధ్యానించు
చున్నాము అని గాయత్రీమంత్రార్థము ఈ యర్థమే "ధ్యే
యస్సదాసవితృమణ్డల" అనుశ్లోకమునను చెప్ప బడినది.
సూర్యమణ్డల మధ్యవర్తియై పద్మాసనాసీనుడై హస్తాభరణ
ములు ధరించి కిరీటధారియై శంఖచక్రముల ధరించిన స్వర్ణ
మయశరీరుడగు శ్రీమన్నారాయణమూర్తి ధ్యానింపదగిన
వాడని యర్థము.

74 భగవద్గీతలో "ఆదిత్యమండలాంతర్గతమై జగత్తును

యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్' ఇతి గీతా వచనాచ్చ. అథ పఞ్చాక్షర షడక్షరాష్టాక్షరాది మన్త్రాణాం భగవత్పరత్వం స్పష్టమేవేతి తన్మన్త్రజాపినో హరినామకీర్తన కారిణ ఏవ. హరినామకీర్తన వశాదేవ జనా ముచ్యేరన్నితి కృపయైవ జనేషు ప్రాచీనైః సన్ధ్యావన్దనాది నిత్యం కార్యం న తు పరిత్యాజ్యమ్. తత్పరిత్యాగే చ స చ పతితో భవతీత్యేవ వ్యవస్థా కృతా. తత్ర విశ్వాసార్థఞ్చ మహాన్పరికరబన్ధ ఉపనయనాదిలక్షణః కృతః. లోకానుగ్రహాయ హి మహాతాం ప్రపత్తిః॥

ప్రకాశింపజేయు నేతేజస్సు కలదో, ఏ తేజము చంద్రమండలము నందున్నదో, ఏయ్యది యగ్నియందు కలదో ఆ తేజస్సు నా సంబంధమైనదని గుర్తింపు" మని శ్రీకృష్ణుడు ప్రబోధించెను. ఇక మంత్రములలో జూచినను పంచాక్షరిగాని షడక్షరి గాని భగవత్స్వరూపమునే బోధించు చున్నవిగాన తన్మంత్ర జపితలు హరినామ సంకీర్తన పరాయణులే యగుచున్నారు. హరినామ కీర్తనమువలన ముక్తులగుదురను నభిప్రాయము తోడనే సంధ్యావందనాది నిత్యకృత్యము లన్నిటియందును ప్రాచీనులు భగవన్నామమును ప్రవేశపరచి యీకార్యములు తప్పక అనుష్ఠింపదగినవి విడువరాదని హెచ్చరించిరి. వానిని పరిత్యజించిన యెడల పతితుడగునని వ్యవస్థ చేయబడెను. దానియందు విశ్వాసము కల్గించుటకై ఉపనయనము మొదలైన గొప్పసంస్కారములను విధించిరి. మహాత్ములు లోకానుగ్రహము కొఱకు పెక్కునియమముల నాచరించుచుందురు.

75. యచ్చోక్తం కలావల్పాయుషో వ్యాధిగ్రస్తా దుర్బలా దరిద్రాశ్చ నరా ఇతి. తదపి కలేర్భూషణమేవ. తథా హి "విపదస్సన్తు నశ్శశ్వత్తాసు సఙ్కీర్త్యతే హరి" ఇతి కున్తీవచనాత్ వ్యాధ్యాదివిపదాగమే పురుషో భగవన్నామ కీర్తయతీతి వ్యాధిగ్రస్తత్వం గుణ ఏవ. ఏవం బలాధిక్యే సతి మత్తతయా సాధుజనాధిక్షేపం ప్రాణిపీడనఞ్చ కరోతి. దుర్బలత్వం గుణ ఏవ. దుర్బలో హి భియా యస్య కస్యాప్యనిష్టం న కరోతి, కిన్తు, మదాభావాత్కస్యాపి స్థిత్వా

---

75. కలికాలమున నల్పాయుష్కులు రోగగ్రస్తులు బలహీనులు దరిద్రులు నుందురని యీకాలమును దూషించుచుందురు, కాని ఇదియు సుగుణమేయని చెప్పవచ్చును. ఎట్లనగా— కుంతీదేవి శ్రీకృష్ణునిగూర్చి "స్వామీ మాకెల్లప్పుడు ఆపదలే వచ్చునట్లనుగ్రహింపుము! ఏలయన ఆపదలందుగాని హరినామ సంకీర్తనము చేయజాలము" అని ప్రార్థించెను. దీనిబట్టి వ్యాధి మున్నగు కష్టములువచ్చినప్పుడు పురుషుడు భగవన్నామము నుచ్చరించును. కాన ఇట్టియాపదలు వచ్చుచుండుట కలికాలమునకు గుణమే కాని దోషము కాదు. జనులు బలహీనులుగా నుందురని మఱియొక దోషము చెప్పిరి. కాని ఇదియు గుణమే. బలమధికమైనచో మదించి సజ్జనులను నిందించెదరు. ప్రాణులను హింసించెదరు. దుర్బలులైనచో నివి జరుగవు బలహీనుడు భయమువలన నెవరికిని ఎగ్గుసేయడు. కాని అహంకారములేకుండుటచే ఎక్కడనైనను గూర్చొని

భగవన్నామ కీర్తయతి ఏవం దారిద్ర్యమపి గుణఏవ. ధన
మదాన్ధస్య దారిద్ర్యం పరమాఞ్జన మితి భాగవతాత్.
ధనికో హి మదాన్ధత్వేన విహితం న కరోత్యవిహితఞ్చ కురుతే
దరిద్రస్తు మదరాహిత్యాద్ధింసాదికం న కరోతి. కిన్తు హరినామ
కీర్తయన్నేవ భిక్షాటనాదికం కరోతి.

76. తథా అల్పాయురపి గుణఏవ. హరినామకీర్తన
కారీ ఖలు స్వల్పేన కాలేనైవ పరమ్పదం ప్రాప్నోతి. విహాయ
సర్వం సాంసారికం దుఃఖమ్. దీర్ఘమాయుస్తు పరమపదప్రాప్తి
విలమ్బకారిత్వాద్దోష ఏవ. న హి జీవతః పురుషస్య యస్య
కస్యాపి తాపత్రయనివృత్తిర్భవతి. తస్మాదాతపతప్తస్య సలి

భగవన్నామము కీర్తించును. ఇట్లే దారిద్ర్యముకూడ మంచిదే.
ధనమదాంధునకు దారిద్ర్యమనునది మంచి కాటుకవంటిదని
భాగవతము దెల్పుచున్నది. ధనికుడు మదాంధతచే తనకు
విధించిన పనుల జేయడు. విధింపబడని కార్యముల జేయును.
దరిద్రునకు గర్వములేనందున హింసాది కృత్యముల సల్పడు.
హరినామము నుచ్చరించుచూ భిక్షాటనమును చేయును.

76 ఇట్లే అల్పాయుష్యము గూడ గుణమేయగుచు
న్నది. హరినామకీర్తన మొనర్చువాడు స్వల్పకాలములోనే
పరమపదమును బడయును. సంసార దుఃఖమునంతయు నతడు
దాటివేయును. దీర్ఘాయుష్యమనునది పరమపదమునుగూర్చి
ఆలసింప జేయును. కాన దోషమేయగుచున్నది. జీవించి
యుండగా ఎవరికిని తాపత్రయము నశించదు. కావున ఎండ

లాశయప్రవేశే ఇవ సంసారదావదగ్ధస్య పరమపదామృత
సాగరప్రవేశే విలమ్బస్సన్తాప హేతురేవ. తస్మాదహో
కలేర్గుణవత్తా!

77. యే పునరధునాపి "నారాయణేతి మన్త్రోస్తి
వాగస్తి వశవర్తినీ। తథాపి నరకే ఘోరే పతన్తీత్యేతదద్భుత"
మితి కులశేఖరోక్తవిధయా హరినామకీర్తన మకృత్వా నరకే
పతన్తి. తే ద్విపాత్పశవ ఏవ. యథా చ చతుష్పాత్పశవో
మూకా స్తథేమేపీతి. హరినామ కీర్తనరహితా హి మూకాః
తస్మాజ్జీవద్దశాయా మేవ మనుష్యేణ హరినామకీర్తనం కర్త

లోమాశిన వానికి కొలనులో జేయుటవలె సంసారదావానల
దగ్ధునకు పరమపదమనెడి అమృతసాగరమున ప్రవేశించుటకు
ఆలస్యమేర్పడుట కష్టకారణమేయగుచున్నది. కావున కలి
కాలము ఎంత సుగుణము.

77. ఇప్పటికినీ ఎవరు "నారాయణ అనుమంత్రము
న్నది చెప్పినమాటను వినెడి నాలుక ఉన్నది. ఐనను
ఘోరనరకమున మానవుడు పడుచుండుట ఆశ్చర్యముగా
నున్న"దని కులశేఖరుడు చెప్పినట్లు హరినామ సంకీర్తనము
జేయక నరకముల పాలగుచున్నారో అట్టివారు రెండుకాళ్ళ
పశువులే. నాల్గుకాళ్ళ జంతువులు ఎట్లునోరులేనివో వారును
అంతే నోరులేనివారు. కాన హరినామ సంకీర్తనము జేయని
వారు మూగవారై యున్నారు. కావున మనుష్యులు జీవించి
యుండగనే అనగా శరీరపాటవ ముండగనే భగవన్నామము

వ్యమ్. "కృష్ణ త్వదీయపదపఙ్కజపఞ్జరాన్తమద్యైవ మే విశతు మానసరాజహంసః। ప్రాణప్రయాణసమయే కఫవాత పిత్తైః కణ్ఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే" ఇతి కులశేఖరోక్తేః అన్తే కఫవాతపిత్తైః కణ్ఠావరోధే సతి హరినామ కీర్తనా యోగాత్, మనసశ్చ న తదానీం స్వాతన్త్ర్యం, తమసా తస్య పరిభవసమ్భవాత్.

78. అత ఏవ మ్రియమాణస్య పితుర్దక్షిణ కర్ణే పుత్రో నారాయణ నామోచ్చారణం కుర్యాదితి విధీయతే. నారాయణ నామ్న ఉచ్చారణమివ శ్రవణమపి హి ముక్తిప్రదం స్మరణ హేతుత్వాత్. ఏవం పుత్రకర్తృక హరినామశ్రవణా

జేయవలెను. "ఓకృష్ణా నామనస్సనెడి రాజహంస నీపాద కమలము లనెడి పంజరములో ఇపుడే ప్రవేశించుగాక! ప్రాణములు పోవునప్పుడు వాతపిత్తశ్లేష్మములు కంఠము నడ్డగించి నిన్నుస్మరింప నీయవు" అని కులశేఖరుడు చెప్పెను. జీవితాంతమున వాతపిత్తశ్లేష్మములు కంఠము నడ్డగింపగా హరినామ కీర్తనము చేయుట అసాధ్యము. ఏలయన ఆసమయమున మనస్సు స్వాధీనము తప్పును. అది తమోగుణముచే నావరింప బడి యుండును

78. కావుననే మరణింపనున్న తండ్రికి కుడిచెవిలో పుత్రుడు నారాయణ నామము నుచ్చరింపవలెనని శాస్త్రము విధించెను. నారాయణ నామముచ్చరించుట ఎట్లు ముక్తి హేతువో దానిని వినుటయు అటులముక్తి హేతువగుచున్నది.

దిన్త్రకాలే ముక్తిస్సమ్భవాదేవ "కాశ్యాన్తు మరణాన్ముక్తి
రథవా పుత్త్రసన్నిధా" విత్యుచ్యతే. కాశ్యాం హి మరణ
కాలే విశ్వేశ్వరస్తారకోపదేశం జన్తోర్దక్షిణకర్ణే కరోతి. అత
ఏవ కాశ్యాంమ్రియమాణానాం సర్వేషాం దక్షిణకర్ణస్యో
పరిస్థితిస్సమ్భవతి.

79. ఏవంమ్రియమాణస్య గళే గఙ్గోదకం యద్వా
సాలగ్రామశిలోదకం విధేయమ్. "భగవద్గీతా కిఞ్చిదధీతా
గఙ్గాజలలవకణికా పీతా । సకృదపి యేన మురారి సమర్చా
క్రియతే తస్యయమోపి న చర్చా" మితి వచనాత్. సాల

వినునప్పుడు కూడా భగవంతుని జ్ఞాపకమునకు వచ్చును. ఈ
రీతి పుత్రుడొనర్చిన హరినామము వినినందున అవసానకాల
మున ముక్తిసంభవించును గనుకనే "కాశీక్షేత్రమందు మర
ణించినను పుత్రునిసమీపమున మరణించినను ముక్తికల్గునని
పెద్దలు చెప్పిరి. కాశీయందు మరణకాలమున జీవుని కుడిచెవి
యందు శివుడు తారకమంత్రముపదేశించును. కావుననే
కాశీలో మరణకాలమున అందరకు కుడిచెవి పైకివచ్చులాగు
పరుండుట సంభవించుచున్నది.

79. ఇట్లు మరణించువాని కంఠములో గంగోదకము
గాని సాలగ్రామతీర్థముగాని ఉంచవలెను. "భగవద్గీత కొంచె
ము జదివినను గంగోదకము ఒకబిందువు త్రాగినను భగవం
తుని ఒకపర్యాయము పూజించినను, అతనికి యమునితో పని
యుండదని శ్రీశంకరుడు నుడివెను. సాలగ్రామ శిలోదకము

గ్రామశిలావారి పాపహారి విశేషత ఇతి వచనాచ్చ. సాల
గ్రామో హి సాక్షాద్ధరే రవతారః. గఙ్గా చ హరేః పాద
ప్రసూతా. అతఏవ సాలగ్రామ శిలా యత్ర వర్తతే స దేశః
కాశీతుల్య ఇత్యుచ్యతే వృద్ధైః. సాలగ్రామశిలా యత్ర వర్తతే
భక్తపూజితా। వారాణస్యా యవాధిక్యం సమన్తాద్యోజన
త్రయ మితి. తథా వ్యాధిగ్రస్తోపి హరినామరసాయనమేవ
పిబేత్. ఇదం శరీరం శతసన్ధిజర్జరం పతత్యవశ్యం పరిణామ
దుర్లభమ్। కిమౌషధైః క్లిశ్యసి మూఢ దుర్మతే। నిరామయం
కృష్ణరసాయనం పిబేతి వచనాత్

80. యది లభ్యతే తర్హి గఙ్గాజలం వా పిబేత్. శరీరే

విశేషముగ పాపములబోగొట్టునని శాస్త్రమునుడువుచున్నది.
సాలగ్రామము ప్రత్యక్షముగా భగవంతుని యవతారము.
గంగయు, నారాయణుని పాదములనుండి జనించినది కావుననే
సాలగ్రామమున్నప్రదేశము కాశీక్షేత్రముతో సమానమైన
దని పెద్దలు చెప్పుదురు. సాలగ్రామము ఎచ్చట భక్తులచే
పూజింపబడుచున్నదో ఆప్రదేశమునకు నలువైపుల ఆమడ
దూరము కాశీతుల్యమగును. "నూరుకీళ్ళతో నేర్పడిన ఈ
శరీరము తప్పక పడిపోవునదియే. మంచిగా పరిణమించుట
దుర్లభము. కావున ఓమూర్ఖుడా మందులతో నేల కష్టపడె
దవు. రోగ వినాశకమైన శ్రీకృష్ణనామమనెడి ఔషధమును
సేవింపుమని యొక భక్తుడు వచించెను.

80. లభించిన యెడల గంగోదకమునైనను త్రాగ

జర్ఝరీభూతే వ్యాధిగ్రస్తే కళేబరే। ఔషధం జాహ్నవీతోయం వైద్యో నారాయణో హరిరితి వచనాత్. శీర్ణేత ఇతి శరీరమితి కళేబరవిశేషణమ్ తదలాభే సాలగ్రామతోయం వా పిబేత్ "అకాలమృత్యుహరణం సర్వవ్యాధినివారణ"మితి వచనాత్. తథా వ్రతాదిష్వపి హరినామైవ కీర్తయేత్." యస్య స్మృత్యా చ నామోక్త్యా తపఃపూజాక్రియాదిషు। న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వన్దే తమచ్యుతమితి వచనాత్.

81. శ్రాద్ధాదిషు విష్ణునామకీర్తనం స్ఫుటమేవ. ఏవం

వలెను. "శరీరము శిథిలమైయుండగా దేహము రోగపీడితము అయియుండగా గంగోదకమే ఔషధము. శ్రీమన్నారాయణుడే వైద్యుడు" అని పెద్దలు చెప్పిరి. గంగాజలము లభింపని యెడల సాలగ్రామతీర్థమునైనను సేవింపవలెను. అది యకాల మృత్యువును హరించునదియు వ్యాధులన్నిటి నివారించుననియు శాస్త్రము వచించెను. ఇట్లే వ్రతములాచరించునపుడుగూడ హరినామమునే కీర్తింపవలెను. "ఎవనిని స్మరించుటవల్లనూ, కీర్తించుటవల్లనూ తపస్సు, పూజమున్నగు కర్మలందు సంభవించిన లోపములన్నియు నశించుచున్నవో అట్టి హరిని నమస్కరించుచున్నాను" అని ప్రమాణము కనబడుచున్నది.

81. శ్రాద్ధాదికర్మలందు హరినామ కీర్తనము స్ఫుటముగా కనపడుచున్నది. ఈ విధముగ నిద్రనుండి లేచిన వి

జాగరాదారభ్య సుప్తిపర్యన్తం యాని విధీయన్తే కర్మాణి శ్రౌతాని స్మార్తాని పౌరాణాని వా. తానిసర్వాణి హరినామ ప్రధానాన్యేవ. తచ్చ హరినామ స్త్రీశూద్రాది సర్వసాధారణం శ్వపచాదిష్వపి హరిభక్తసద్భావాత్.

82. విప్రాద్ద్విషడ్గుణయుతాదరవిన్దనాభ పాదారవిన్దవిముఖాచ్ఛ్వపచం వరిష్ఠం। మన్యే, తదర్పితమనో వచనే హితార్థప్రాణం పునాతి స కులం నతు భూరిమాన ఇతి భాగవతాత్। గోపీగజేన్ద్రాదీనామపి హరిభక్తిదర్శనాత్. ఏవం హరినామకీర్తనపరో జనో యది ద్విజస్తర్హి సాలగ్రామే హరి

మొదలు మఱల నిద్రించువఱకు వేదశాస్త్రపురాణములచే నన్నికర్మలు విధింపబడెనో అవియన్నియు హరినామము ప్రధానముగా గల్గినవి ఐయున్నవి. ఆ హరినామము స్త్రీ శూద్రాదులందరికి సమానమైయున్నది. చండాలురందుగూడ భగవద్భక్తులు గనుపించుచున్నారు.

82. "భక్తిహీనుడై అనేకసుగుణములుగల బ్రాహ్మణునికంటె మనోవాక్కాయముల విష్ణువునర్చించు చండాలుడు శ్రేష్ఠుడని తలచుచున్నాను. అతడే కులము నుద్ధరించునుగాని కులగౌరవమున విఱ్ఱవీగు విప్రుడు ఉద్ధరింపజాలడు." అని భాగవతమున గలదు. గోపికాస్త్రీలు, గజేంద్రుని మున్నగువారు భక్తులైయుండిరి. ఇట్లే హరినామ కీర్తన పరాయణుడైన మనుజుడు అందును ద్విజుడైనచో సాలగ్రామమందు భగవంతుని పూజించుచుండును. స్త్రీ శూద్రులు

బుద్ధ్యా పూజయేత్. స్త్రీశూద్రాదేస్తు న తస్య సర్వాధికారః
ప్రాజ్ఞస్తు హృద్యేవేశ్వరమర్చయతీతి న తస్య సాలగ్రామా
ద్యర్చనం విధీయతే

83. అజ్ఞస్య విగ్రహార్చనం విహితమ్. ప్రతిమా
స్వల్పబుద్ధీనామిత్యుత్తరగీతావచనాత్-ఇతి. తస్మాత్సర్వోపి
జనోఽధునా హరినామకీర్తనం కుర్యాత్, హరికథాశ్రవణం
కుర్యాత్, హరికథాగానఞ్చకుర్యాత్. నివృత్తతర్షైరుపగీయ
మానాద్భవౌషధాచ్ఛ్రోత్రమనోభిరామాత్। క ఉత్తమశ్లో
కగుణానువాదాత్పుమాన్విరజ్యేత వినా పశుఘ్నాదితి భాగవ

మాత్రము సాలగ్రామమును స్పృశింపరాదు. ప్రాజ్ఞుడు మనసు
నందే ఈశ్వరునర్చించునుగాన నతనికి సాలగ్రామాది పూజలు
విధింప బడలేదు.

83. అల్పజ్ఞులకు ప్రతిమలేర్పరుప బడెనని యుత్తర
గీతయందుపదేశింపబడినటుల నజ్ఞులకు విగ్రహారాధన విధింప
బడియున్నది. కావున నీకాలమున మానవులెల్లరు హరినామ
స్మరణము జేయవలెను. హరికథలు వినుట గానముచేయు
టయు కర్తవ్యము. "భవరోగమున కౌషధము రాగద్వేష
ముల బారద్రోలిన మహాత్ములచే గానము చేయబడునదియు
మనోహరము శ్రవణానందకరమునగు భగవంతుని యుదార
చరితమును గానముసేయుట ఎవడు విరమించును? విరమించిన
వాడు పశుఘ్నుడే యనవలెను" అను భాగవతవచనమునుబట్టి
హరికథలయందు విముఖుడగువాడు పశుఘ్నుడని తెలియు

తాద్ధరికథావిముఖః పశుఘ్న ఏవ.

84. న చ నాస్తి హరికథాస్వామృతమితి వాచ్యమ్. వాల్మీకేర్వదనారవిన్దగళితం రామాయణాఖ్యం మధ్విత్యాది వచనేభ్యః హరికథాయా అతీవామృతవత్స్వాదుత్వాత్. హరికథాశ్రవణాసక్తసహృదయా ఏవాత్ర ప్రమాణమ్. కిఞ్చ నిపీయ యస్య క్షితిరక్షిణః కథాస్తథాద్రియన్తే న బుధాః సుధామపీతి నలచరిత్రస్యైవామృతవత్స్వాదుత్వే కిమ్పునర్హరిచరితస్య? అపిచ కథానాం స్వాదుత్వం నాయకగుణప్రయుక్తం. కథానాయకస్య శ్రీవిష్ణోర్నిఖిలహేయప్రత్యనీక

చున్నది.

84. హరిచరితమందట్టి యమృతత్వముకలదని యందు రేమో! వినుడు "వాల్మీకియొక్క ముఖకమలమునుండిబయలు దేరిన రామాయణమను మధువు (తేనె) కర్ణపుటములతో ద్రావినవారికి జన్మజరామరణవ్యాధిని నశింపజేయునను" ఇట్టి శ్లోకములు హరికథను అమృతతుల్యముగా వర్ణించుచున్నవి. వానినివిని యానందించు సహృదయులే యిందుకు దాఖ్యాణము. "ఏచరిత్రమునువిని దేవత" లమృతమును కూడ నాదరింపలేదోయని నలచరిత్రయందు చెప్పబడెను. నలచరిత్రయే యమృతమువలె నాస్వాదయోగ్యమైన యెడల శ్రీమన్నారాయణచరిత్రమునుగూర్చి చెప్పగలమా! ఇదియుగాక కథలకు రుచి ఎట్లుకల్గుననిన అది కథానాయకునిబట్టి వచ్చును. విష్ణువే కథానాయకుడైనపుడు అనంత కల్యాణగుణ సముద్రుడైన

కల్యాణగుణగణమాహాత్మ్యాదధిత్వం శ్రుతిస్మృతిపురాణాదిప్రసిద్ధమ్ "యతోవాచో నివర్తన్తే నాన్తరిక్షక్షితిక్షయాత్। తథా వాచో నివర్తన్తే నాచ్యుతస్య గుణక్షయాత్"

85. "విష్ణోర్ను వీర్య గణనాం కతమోఽర్హతీహ యః పార్థివాన్యపి కవిర్విమమే రజాంసి." "విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచమ్" ఇత్యాదివాక్యాన్యత్రోదాహర్తవ్యాని. అతఏవ మురారిభట్టః ప్రాహ "యదిక్షుణ్ణం పూర్వైరితి జహాతి రామస్య చరితమ్। గుణైరేతావద్భిర్జగతి పునరన్యో జగతి కః। స్వమాత్మానం తత్తద్గుణ గరిమగంభీరమధుర స్ఫురద్వాగ్బ్రి

యామహాత్ముని చరితముయొక్క రుచి వర్ణనాతీతము. భగవద్గుణములు శ్రుతిస్మృతిపురాణములందు సుప్రసిద్ధముగా నున్నవి. "ఆకాశమున విడువబడిన బాణము ఎట్లుదానియంతమును కనుగొనజాలదో అట్లే అనంతగుణాకరుడగు భగవంతుని వర్ణించు వాక్కులు ఆతని యంతమును కనుగొనజాలవు"

85. ఏ-కవి భూమియొక్క-రేణువులను లెక్కించునో ఆతడైనను శ్రీమహావిష్ణువుయొక్క గుణములను వర్ణించుటకు సమర్థుడుకాడు" మున్నగు శ్రుతిస్మృతి వాక్యములవలన భగవంతునియొక్క గుణములు అనంతములని తెలియుచున్నది. కావుననే మహాకవి మురారిభట్టు ఇట్లు వచించెను. శ్రీరాముని చరితమును ప్రాచీనకవులంబు వర్ణించిరని వదలినయెడల అంతటి సుగుణసంపద గలిగిన మరియొక నాయకుడు ప్రపంచమున నెవరుగలరు? మృదు మధుర గంభీరవాక్కులు గల

ష్ణోణః కథముపకరిష్యన్తి కవయః” ఇతి.

86. నన్వేవమ్ హరికథా స్వస్త్యమృతమ్. ఏవమమృతత్వాదేవ బహుభిర్బహుధా కావ్యనాటకాది రూపేణ హరికథా ఉపవర్ణితా బభూవుర్భవన్తి భవిష్యన్తి చ. హరినామోచ్చారణే తు నాస్త్యమృతమితిచేన్నైవమ్. “రామహరే కృష్ణహరే తవ నామ వదామి సదా నృహరే। రామస్మరణాదన్యోపాయం న హి పశ్యామో భవతరణే. సీతావల్లభ దాశరథే దశరథనన్దన లోకగురో। రావణమర్దన రామ నమో భక్తం తే పరిపాలయ మామ్॥” ఇత్యాదిష్వమృత సద్భావాత్.

కవీశ్వరులు ఆమహాత్ముని వర్ణనము జేయనిచో నెట్లు కృతార్థులు కాగలరు? అనెను.

86. హరికథలందమృతముండుగాక. కావుననే పలువురు కావ్యనాటకాది రూపమున పలుకబ్బముల రచించియుందురుగాక! రచింతురుగాక! హరినామోచ్చారణము నం దేమియమృతము గలదు? అని కొందరు ప్రశ్నింతురు. అది యసంగతము. ఓరామ ఓకృష్ణ ఓనరసింహ నీనామమునే నిరంతరము కీర్తింతును. భవసాగర తరణమునకు రామనామ స్మరణముకన్న మరియొక మార్గములేదు. ఓసీతాపతీ! దాశరథీ జగద్గురూ! రావణాంతకా! రామచంద్రా! నీభక్తుని నన్ను గాపాడుము. ఈయర్థముగల రామహరే కృష్ణహరే మున్నగు గేయములు అమృతము నొలుకుచుండును.

87. ననుతదమృతం గానగతమేవ న తు నామగత మితి చేత్ తర్హి హరినామ్న్యమృతమస్తి వా? ఉత నేతి తత్కీర్తనకారిణః పృచ్ఛ. తేషామానన్దబాష్ప రోమాఞ్చాదికం దృష్ట్వా వా అనుమిను! "కర్ణామృతం కిమపి తత్కలభాషిణీనాం నామాపి కిం న వికరోతి నిశమ్యమానమ్" ఇతి స్త్రీనామ్న ఏవ కర్ణామృతత్వే కిం పునర్హరినామ్నః?

88. ననుస్త్రియాస్సున్దరత్వాత్తదాసక్తస్య కాముకస్య తన్నామాపి కర్ణామృతమేవేతి చేత్ – తర్హి వా త్రాపీతి విద్ధి. భగవాన్హి కన్దర్పబృన్దసున్దరః. భగవద్భక్తస్య చ తన్నామాపి

---

87. ప్ర:– ఓయీ! నీవు తలచెడి యమృతము నామములోనిది కాదు. అది గానమందలి రసమని యెందుకనరాదు?

ఉ:– హరినామమునందు అమృతము ఉన్నదా లేదా యని సంకీర్తనపరుల నడుగుము. లేదా కీర్తనా సమయమున వారికి గల్గెడి బాష్పములు రోమాంచము మున్నగు సాత్త్వికభావముల జూచియైన ఊహింపుము. మధురముగా సంభాషించు యువతుల పేరువిన్నను కర్ణామృతముగా నుండునని చెప్పుచుండ హరినామమును కర్ణామృతమనుటలో సందియమేమి?

88 ప్ర:– స్త్రీలు సుందరముగా నుండురుగాన కాముకునకు వారి పేరు వినినను కర్ణామృతముగా నుండుట సహజము కదా!

ఉ:– భగవద్విషయమునుగూడ నిట్లే గుర్తింపుము.

కర్ణామృతమేవ. ననుస్త్రీసౌన్దర్యస్య ప్రత్యక్షత్వాత్ స్త్రియామ్భవతు పురుషస్యానురాగః, హరిసౌన్దర్యస్యాప్రత్యక్షత్వాత్కథం హరావనురాగోదయ ఇతిచేన్నైవమ్. శ్రీకృష్ణప్రతిమాదిషు హరిసౌన్దర్యస్య ప్రత్యక్షత్వాత్. భాగవతాదిగ్రన్థసిద్ధత్వాచ్చ. ఏవమమృతమయత్వాదేవ రామనామ్నశ్శ్రీశఙ్కర పార్వత్యాదిభిరనవరతం జప్యమానత్వమ్.

89. శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే।
సహస్రనామతత్తుల్యం రామనామ వరాననే ఇత్యాదివచనేభ్యః. ఉక్తఇచ్ఛశఙ్కరేణ- శ్రీమదాగ్నిమనుసుధామృత

భగవానుడు శతకోటి మన్మథసుందరుడు భగవద్భక్తున కాతని నామధేయము గూడ కర్ణామృతముగ నుండును.

ప్ర:– స్త్రీసౌందర్యము ప్రత్యక్షముగాన పురుషున కనురాగము కలుగవచ్చును. హరిసౌందర్య మప్రత్యక్షముగాన నతనియం దనురాగమెట్లు కలుగును?

ఉ:– శ్రీకృష్ణ విగ్రహాదులయందు హరిసౌందర్యము ప్రత్యక్షముగనే యుండును. భాగవతాదగ్రంథములందు గూడ ప్రత్యక్షమే. మరియు రామనామము అమృతమయ మగుటచేతనే శివుడు, పార్వతి మున్నగువారిచే నిరంతరము జపింప బడుచున్నది.

89. శ్రీరామ రామ రామేతి యను రామమంత్రమును శివుడు పార్వతికి ఉపదేశించెను, "ఓప్రియురాలా శ్రీరామ నామము నుచ్చరించుటం జేసి నానాలుక యమృతరసపూర్ణ

రసపాత్రియస్యరూపా ప్రియో ఽహాస్య మే గరళం సుధాం న కలయే చేదసు మోక్షః కథమ్? ఇతి. కిఞ్చ రామరామేత్యవిరతం జపతో హి చిత్తమనాత్మచిన్తనముత్సృజ్య సుఖం తిష్ఠతీతి దుఃఖ నివారకత్వాత్సుఖకరత్వాచ్చ హరినామ్నోఽమృతమయత్వం యుక్తమేవ.

90. అపి చ యో హరినామ జపతి స కదాచిదపి తదర్థేఽపరమాత్మని లగ్నహృదయో భవత్యేవేతి కృత్వా భగవల్లగ్నచిత్తస్య తస్యామృతపానం దుర్వారమేవ. అమృతమయో హి భగవాన్పరమానన్దరూపత్వాద్ధృదయానన్దకరసున్దరాకారత్వాచ్చ. అతఏవ కేచిదుక్తమ్— "కర

మై యున్నది". అని శంకరుడు పార్వతితోననెను. మరియు రామరామయని నిరంతరము జపించుచున్న యెడల మనస్సు అనాత్మ పదార్థముల విడచి సుఖముగానుండును. కాన దుఃఖ నివారణ మూలమునను సుఖప్రదమగుటచేతను హరినామ మమృతమయ మనదగియున్నది.

90. మరియు హరినామము నెవడు జపించునో అతడొకప్పుడు పర్యాయమైనను పరమాత్మయందు లగ్నహృదయుడై యుండును. కాన అట్టిచిత్తమునకు అమృతపానము స్వయముగనే లభించును. భగవానుడు పరమానంద స్వరూపుడగుట వలనను హృదయానంద సంధాయకుడగుట వలనను నంతయు నమృతమయము. కావుననే ఒకానొకభక్తుడిట్లు వచించెను. సంసారమనెడి మరు(ఎడారి)భూమియందు

చరణసరోజే కాన్తిమన్నేత్రమీనే శ్రమముషి భుజవీచి వ్యాకులేఽగాధమార్గే । హరిసరసి విగాహ్యాపీయ తేజోజలౌఘం భవమరుపరిఖిన్నః ఖేదమద్య త్యజామి" ఇతి.

91. సుఖకరమపరం న జాతు జానే హరిచరణస్మరణామృతేన తుల్యమితి చ. అతఏవ "ఆత్మారామాశ్చ మునయో నిర్గ్రన్థా అప్యురుక్రమే । కుర్వన్త్యహైతుకీం భక్తిమిత్థంభూతగుణో హరిః" ఇతి భాగవతే వ్యాసేనోక్తమ్. న చైవం సాకారేశ్వరభజనమేవసుఖకరమస్తు న తు నిరాకారేశ్వరభజనమితి వాచ్యమ్. మనఃక్లేశాభావేన తస్యాతీవ సుఖకరత్వాత్.

సంచరించి పరితపించుచున్న నేను, హరియనెడి సరస్సులో మునిగి తేజమనెడి జలమును గ్రోలి తాపము విడచుచున్నాను హరిసరస్సు ఎట్టిదనిన అతని కరచరణములనెడి కమలములను నేత్రములనెడి మీనములు నుండునది.

91 హరిచరణ స్మరణామృతముతో తుల్యమగు సుఖకరమైన మరియొక పదార్థమును నేనెఱుగనని యొకభక్తుడు వచించెను. కావుననే ఆత్మయందే రమించెడి ప్రపంచవాసనలబాలద్రోలిన మహర్షులు సైతము నిష్కారణముగ తనను గొల్చునట్లుచేయు గుణముగలవాడు శ్రీహరియని వ్యాసమహర్షి భాగవతమున వచించెను.

ప్ర:— సాకారేశ్వరభజనమే సుఖకరముగాని నిరాకారేశ్వరుని భజన మెట్లుసుఖకరము?

ఉ:— నిరాకారభజన మింకను క్లేశరహితముగా నుం

మనసస్తూష్ణీంభావో హి పరమానన్దప్రదః. హరిర్హి పరమానన్దరూపః. విజ్ఞానమానన్దం బ్రహ్మేతి శ్రుతేః. తస్య చ స్ఫూర్తిః ప్రశాన్తే మనసి సంభవతి. యదోపరామో మనసో నామరూపరూపస్య దృష్టస్మృతసమ్ప్రమోషాత్, య ఈయతే కేవలయా స్వసంస్థయా హంసాయ తస్మై శుచిషద్మనే నమ" ఇతి భాగవతాత్.

92. తస్మాత్సాకారే నిరాకారే వా పరమేశ్వరే పరమానన్దలిప్సునా చిత్తం స్థాపనీయమ్ తస్య చ హరినామగుణకీర్తనశ్రవణాదికం ముఖ్యం సాధనమితి కలౌ సర్వోఽపి

డుటచే మిగుల సుఖకరమైనదని చెప్పఁబడెను. మనస్సు వ్యాపార రహితముగా నుండుటయేకదా యానందకారణము. హరియే పరమానందస్వరూపుడు. ఈ విషయమున "విజ్ఞానమానందం బ్రహ్మ" అను శ్రుతివాక్యము ప్రమాణము. అట్టి ఆనంద స్ఫురణము మనస్సు ప్రశాంతముగ నున్నప్పుడు సంభవించును. నామరూపాత్మకముగా మనస్సు తానుచూచినది స్మరించినది ఎపుడు విడచునో అపుడు ఆత్మమాత్రుడై పురుషుడు శుద్ధస్వరూపుడగు పరమాత్మను తనలో దాను చూచును.

92. కావున సాకారుడు లేక నిరాకారుడైన పరమేశ్వరునియందు పరమానందమును పొందవలచినవాడు తనచిత్తమునాతనియం దుంచవలెను. అందుకై భగవంతుని నామరూపాదుల కీర్తించుటో శ్రవణముజేయుటో ముఖ్యసాధనము

శ్రీ హరినామ సంకీర్తన శ్రవణాదికం కుర్యాత్. తత
లోకే వా పరలోకే వా భక్తిజ్ఞానవైరాగ్యం ప్రాప్నో
తి.

ఇతి బెల్లంకొండోపనామక
రామకవి కృతం
కలిభూషణమ్
శ్రీ హయగిరివాస్తవ్యస్య
విరోధికృత్ ఫాల్గునామావాస్యా.

కలికాలమున ప్రతిమనుజుడు శ్రీహరినామ సంకీర్తన శ్రవణాదికము చేయవలెను. దాని వలన ఈ లోకమునగాని పరలోకమునగాని భక్తిజ్ఞానములు వృద్ధిపొంది సంసారము ... ముక్తి బడయును.

ఇతి శ్రీ బెల్లంకొండ రామరాయ
కవీంద్రులచే రచింపబడిన
కలిభూషణము
శ్రీ హయగిరివాస్తవ్యము
రచించినతిథి విరోధికృత్ ఫాల్గునామావాస్య

ఆంధ్రీకరించినది:
సాహిత్యశిరోమణి
— ధర్మపురి శేషగిరిశర్మ
సంస్కృత పండితుడు
మునిసిపల్ హైస్కూల్, నరసరావుపేట.
దీ 1–8–56

కోటేశ్వర ప్రింటింగ్ ప్రెస్, నరసరావుపేట.